


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 159 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | బుధవారం - 29 - జులై - 2026 | వెల రూ. 5 /-

## హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ

- సీఎం రేవంత్ రెడ్డి

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపణ



**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను తక్షణం విధుల నుంచి తప్పించాలంటూ హైకోర్టు వెలువరించిన ఆదేశాలపై తెలంగాణ ప్రభుత్వం స్పందించింది. ఈ ఉత్తర్వులను సమీక్షిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైడ్రా కార్యకలాపాలు యథావిధిగా కొనసాగుతాయని, ఆ సంస్థను మరింత బలోపేతం చేస్తామని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా అనేది తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అతిపెద్ద సంస్కరణ అని అభివర్ణించారు. ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో న్యాయస్థానాలను తప్పుదోవ పట్టిస్తూ, సోషల్ మీడియా వేదికగా ఏజెన్సీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. "బతుకమ్మ కుంటను ఆక్రమించింది పేదలా లేక పెద్దలా? ఒక బీఆర్ఎస్ నేత అక్కడ 10 ఎకరాలు కబ్జా చేశారు. ఎన్ కన్వెన్షన్ పేదలదా? గండిపేట చెరువు వద్ద కూల్చివేసినవి సామాన్యుల నిర్మాణాలా?" అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. భూ కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు. కబ్జాదారులను రక్షించేందుకు భారీగా నిధులు వెచ్చిస్తూ సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సోమేశ్ కుమార్‌పై 400 కోర్టు ధిక్కరణ కేసులు ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. హైడ్రా విషయంలో ప్రభుత్వానికి పూర్తి స్పష్టత ఉందని, ఒక అధికారిని ఎక్కడ నియమించాలన్నది ప్రభుత్వ విచక్షణాధికారమని ఆయన పేర్కొన్నారు. తప్పుడు కేసులను న్యాయస్థానాల్లోనే ఎదుర్కొంటామని స్పష్టం చేశారు.

## బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా

- రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

- హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలన్న హైకోర్టు
- హైకోర్టు ఆదేశాలు రేవంత్ ప్రభుత్వానికి చెంపపెట్టు అన్న కేటీఆర్
- కాంగ్రెస్ నేతల నివాసాలను ఎందుకు కూల్చడం లేదని ప్రశ్న



2

## తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే

- రాంచందర్ రావు

- హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలన్న హైకోర్టు ఆదేశాలను సమీక్షిస్తామన్న సీఎం
- హైడ్రా అనేది ప్రభుత్వం తెచ్చిన అతిపెద్ద సంస్కరణ అని వెల్లడి
- ఆక్రమణదారులు నకిలీ పత్రాలతో కోర్టులను తప్పుదోవ పట్టిస్తు-న్నారని ఆరోపణ



2

## తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు..?

- మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

- తెలంగాణ టీవీ అవార్డులపై ప్రభుత్వం కసరత్తు
- అవార్డులకు పీవీ పేరు పరిశీలన
- సీఎం రేవంత్‌తో చర్చించి తుది నిర్ణయం
- లోగో, కేటగిరీలపై సమీక్ష పారదర్శక ఎంపికకు మంత్రి ఆదేశాలు
- బుల్లితెర వర్గాల్లో హర్షం



2

## హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

- మహిళా ట్రైనీ ఐపీఎస్ ఫిర్యాదుతో కేసు నమోదు
- మిర్యాలగూడ వద్ద ట్రేస్ చేసి అత్తాపూర్ స్టేషన్‌కు తరలింపు
- ఆరోపణలు అవాస్తవమన్న ఉదయ్ రెడ్డి..
- విచారణకు సహకరిస్తానని వెల్లడి



2

## పేపర్ లీకేజీల నిరోధానికి కఠిన చట్టం..

- రూ.10 కోట్ల వరకు జరిమానా

- లోక్‌సభలో పేపర్ లీకేజీ నిరోధక బిల్లుపై చర్చ
- వ్యవస్థీకృత ముఠాలకు రూ.10 కోట్ల వరకు జరిమానా ప్రతిపాదన
- నేరానికి పాల్పడిన వారికి 10 ఏళ్ల వరకు జైలు శిక్ష
- కేసుల విచారణకు ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటు



2

## హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం..

జలమయమైన రోడ్లు, స్తంభించిన ట్రాఫిక్



- హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం
- పలు ప్రాంతాల్లో రోడ్లు జలమయం, స్తంభించిన ట్రాఫిక్
- మియాపూర్, కూకట్‌పల్లి, రాయదుర్గంతో పాటు పలు ప్రాంతాల్లో వర్షం

2

## రేపిస్టుల మద్దతుదారుడు

- కొత్త విద్యామంత్రిపై రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు

- కొత్త విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిపై రాహుల్ గాంధీ ఆగ్రహం
- బిల్కిస్ బానో కేసు దోషుల విడుదలను జోషి గతంలో సమర్థించడమే కారణం
- రాహుల్ వ్యాఖ్యలను ఖండించిన బీజేపీ

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** కేంద్ర విద్యాశాఖ నూతన మంత్రిగా ప్రహ్లాద్ జోషి నియామకంపై ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జోషిని రేపిస్టుల మద్దతుదారుడి అభివర్ణిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. బిల్కిస్ బానో కేసులో దోషుల విడుదలను గతంలో సమర్థించిన వ్యక్తికి కీలకమైన విద్యాశాఖను ఎలా అప్పగిస్తారని ఆయన ప్రశ్నించారు. మంగళవారం పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడిన రాహుల్ గాంధీ, "నేరస్తులను సమర్థించే వ్యక్తి కంటే నీచమైన వ్యక్తి మరొకరు ఉండరు. ప్రహ్లాద్ జోషి నియామకం మన విద్యా వ్యవస్థకు, ప్రతి విద్యార్థికి అవమానకరం" అని వ్యాఖ్యానించారు. క్యాబినెట్‌లో ఇతర సమర్థులైన మంత్రులు ఉండగా, జోషినే ఎందుకు ఎంచుకున్నారో ప్రధాని సమాధానం చెప్పాలని ఆయన నిలదీశారు. రాహుల్ సోదరి, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సైతం లోక్‌సభలో ఇదే అంశాన్ని ప్రస్తావించారు. గర్భిణిపై అత్యాచారం చేసిన వారి విడుదలను సమర్థించిన వ్యక్తికి కీలక పదవి ఇవ్వడం ద్వారా దేశంలోని కోట్ల మంది విద్యార్థినులకు ప్రధాని ఎటువంటి సందేశం పంపుతున్నారని ఆమె ప్రశ్నించారు. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ ఆరోపణలపై కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నిరసనల నేపథ్యంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శ నివార ం రాజీనామా చేసిన



విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రహ్లాద్ జోషికి విద్యాశాఖ బాధ్యతలను అప్పగించారు. 2018లో గుజరాత్ ప్రభుత్వం బిల్కిస్ బానో కేసులో 11 మంది దోషులను విడుదల చేయగా, అప్పట్లో కేంద్ర మంత్రిగా ఉన్న జోషి ఆ నిర్ణయాన్ని సమర్థించారు. దోషులు జైలులో సుదీర్ఘ కాలం గడిపారని, వారి ప్రవర్తన బాగుందని ఆయన పేర్కొనడం అప్పట్లో వివాదాస్పదమైంది. అయితే, 2024లో సుప్రీంకోర్టు ఈ విడుదలను రద్దు చేస్తూ తీర్పునిచ్చింది.

## ఫేస్‌బుక్, గూగుల్, ఎక్స్‌లకు కేంద్రం సమన్లు

- ఆగస్టు 3న సోషల్ మీడియా ప్రతినిధులతో భేటీ
- మెటా, గూగుల్, ఎక్స్, స్నాప్‌చాట్ ప్రతినిధులు హాజరుకావాలని నోటీసులు
- ప్రధాని వీడియో తొలగింపు వివాదం నేపథ్యంలో కీలక పరిణామం

# అట్టుడుకుతున్న పాక్ ఆక్రమిత కశ్మీర్..
## 20 మంది మృతి



**నేటి శుభోదయ, పిఓకే**
పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. 'జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ)' చేపట్టిన లాంగ్ మార్చ్ సందర్భంగా జరిగిన హింసలో కనీసం 20 మంది మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. జేఏఏసీ మంగళవారం ఎక్స్‌లో చేసిన పోస్టు ప్రకారం.. లాంగ్ మార్చ్ బృందాలు రావల్‌కోట్‌కు చేరుకున్నాయి. ఇప్పటివరకు 19 మంది మృతుల గుర్తింపును నిర్ధారించామని తెలిపింది. తలకు బుల్లెట్ గాయం అయిన మరో వ్యక్తి వద్ద గుర్తింపు పత్రాలు లేకపోవడంతో మొత్తం మృతుల సంఖ్య 20కి చేరిందని పేర్కొంది. పరిస్థితులు సాధారణమైన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని తెలిపింది. జేఏఏసీ, పాకిస్థాన్ అధికారుల మధ్య చర్చలు విఫలం కావడంతో ఈ లాంగ్ మార్చ్ చేపట్టారు. ఆదివారం మీర్‌పూర్ డివిజన్ నుంచి ప్రారంభమైన నిరసన ర్యాలీ సోమవారం ముజఫరాబాద్ వైపు సాగింది. మరోవైపు పాక్ భద్రతా బలగాలు శాంతియుత నిరసనకారులపై సోమవారం సాయంత్రం కాల్పులు, టియర్ గ్యాస్, భారీ బలప్రయోగానికి పాల్పడ్డాయని 'యునైటెడ్ కశ్మీర్ పీపుల్స్ నేషనల్ పార్టీ' (యూకేపీఎన్‌పీ) ఆరోపించింది. దీంతో పలువురు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారని పేర్కొంది. ఈ ఘటనపై ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు వెంటనే జోక్యం చేసుకోవాలని యూకేపీఎన్‌పీ కోరింది. శాంతియుత నిరసనకారులపై కాల్పులు, అధిక బలప్రయోగాన్ని నిలిపివేయాలని పాకిస్థాన్‌పై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేసింది. మరోవైపు పీఓకేలో జరుగుతున్న నిరసనలపై భారత విదేశాంగ శాఖ గత నెల స్పందించింది. అక్కడ పోలీసుల దౌర్జన్యాల్లో పలువురు మరణించారని, అనేక మంది గాయపడ్డారని పేర్కొంటూ పాకిస్థాన్‌ను అంతర్జాతీయ సమాజం జవాబుదారీగా నిలపాలని ఆశిస్తున్నట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

# ఫేస్‌బుక్, గూగుల్, ఎక్స్‌లకు కేంద్రం సమన్లు

**మొదటిపేజీ తరువాయి..** సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నియంత్రణ, వినియోగదారుల గోప్యత వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్), గూగుల్, ఎక్స్, స్నాప్‌చాట్ వంటి దిగ్గజ సంస్థలకు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమన్లు జారీ చేసింది. ఆగస్టు 3న నిర్వహించనున్న పార్లమెంటరీ కమిటీ సమావేశానికి హాజరై, సంబంధిత అంశాలపై వివరణ ఇవ్వాలని సోషల్ మీడియా ప్రతినిధులను ఆదేశించింది. కమ్యూనికేషన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పార్లమెంటరీ కమిటీ ఛైర్మన్, బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ సమావేశానికి టెక్ కంపెనీల ప్రతినిధులతో పాటు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మరియు హోం మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు కూడా హాజరై కమిటీకి వివరాలు సమర్పిస్తారని ఆయన తెలిపారు. ప్రజల, ముఖ్యంగా మహిళలు, పిల్లలు, రైతుల సమాచార భద్రతకు తీసుకుంటున్న చర్యలతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణకు ఎలాంటి భరోసా కల్పిస్తున్నారో వివరించాలని కంపెనీలను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇటీవల పరీక్ష పత్రాల లీకేజీ, సంస్కరణలపై ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడిన వీడియోను ఫేస్‌బుక్ కొద్దిసేపు తొలగించడం వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత సాంకేతిక లోపం వల్లే ఈ పొరపాటు జరిగిందని మెటా వివరణ ఇచ్చింది. ఈ వివాదం మరియు విద్యార్థుల నిరసనల నేపథ్యంలో సోషల్ మీడియా వినియోగంపై విస్తృత చర్చ జరుగుతున్న తరుణంలో పార్లమెంటరీ కమిటీ సమన్లు జారీ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# హైదరాబాద్‌ను ముంచెత్తిన భారీ వర్షం
## - జలమయమైన రోడ్లు, స్తంభించిన ట్రాఫిక్



**మొదటిపేజీ తరువాయి..** భాగ్యనగరాన్ని మంగళవారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఏకధాటిగా కురిసిన కుండపోత వానకు రహదారులన్నీ జలమయమయ్యాయి. దీంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎక్కడికక్కడ స్తంభించిపోవడంతో వాహనదారులు తీవ్ర అవస్థలు పడ్డారు. ముఖ్యంగా కార్యాలయాల పనివేళలు ముగిసే సమయం కావడంతో హైటెక్ సిటీ, మాదాపూర్, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. మియాపూర్, కూకట్‌పల్లి, రాయదుర్గం, మణికొండ, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్, కోఠి, మలక్‌పేట, దిల్‌సుఖ్‌నగర్ సహా నగరంలోని పలు ప్రాంతాల్లోపై వర్షం ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ క్రమంలో హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి పోలీసులు రంగంలోకి దిగి కీలక జంక్షన్ల వద్ద ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అదే సమయంలో హైడ్రా బృందాలు రహదారులపై నిలిచిన నీటిని తొలగించే పనులను వేగవంతం చేశాయి. కాగా, సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు కూడా నగరంలో పలుచోట్ల వర్షం కురిసింది.

# బ్లాక్‌మెయిల్ కోసమే హైడ్రా : రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

**మొదటిపేజీ తరువాయి..** హైడ్రా కమిషనర్‌ను తక్షణమే ఆ పదవి నుంచి తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలు రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. ఈ పరిణామంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటుగా స్పందించారు. హైడ్రాను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక బ్లాక్‌మెయిల్ సాధనంగా వాడుకుంటోందని, హైకోర్టు తీర్పు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చెంపపెట్టు వంటిదని ఆయన విమర్శించారు. మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, బిల్డర్లను, సామాన్య పౌరులను లక్ష్యంగా చేసుకుని డబ్బులు వసూలు చేయడానికే హైడ్రాను ప్రయోగిస్తున్నారని ఆరోపించారు. అధికార పక్షానికి చెందిన వారి ఆస్తుల జోలికి వెళ్లడం లేదని, ఇదే నిజమైతే ముఖ్యమంత్రి సోదరుడి అక్రమ కట్టడాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. భవిష్యత్తులో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను రద్దు చేస్తామని ఆయన ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. దేశంలో ఏ అధికారి అయినా 63 సార్లు కోర్టు ధిక్కరణకు పాల్పడిన దాఖలాలు ఉన్నాయా అని కేటీఆర్ ప్రశ్నించారు. హైడ్రా రేవంత్ రెడ్డికి వేటకుక్కలా మారిందని, దీనిని అడ్డుపెట్టుకుని బిల్డర్ల వద్ద 'ఆర్ఆర్ ట్యాక్స్' వసూలు చేస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి సోదరుడి నివాసంతో పాటు కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్, మహేందర్ రెడ్డి, కేవీపీల అక్రమ కట్టడాలను ఎందుకు కూల్చివేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే హైడ్రాను బంగాళాఖాతంలో కలిపేస్తామని స్పష్టం చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై కూడా కేటీఆర్ స్పందించారు. ఈ ఉదంతంతో దేశ యువత మొదటిసారిగా మోదీ ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన అసమర్థతతో సరైన మద్దతు ఇవ్వలేకపోవడంతో, విద్యార్థులే నేరుగా పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. అవసరం వచ్చినప్పుడు యువత తప్పకుండా స్పందిస్తుందని కేసీఆర్ గతంలోనే చెప్పారని అన్నారు. ధర్మేంద్ర ప్రధాన్ హయాంలో నీట్ పేపర్ మూడుసార్లు లీక్ అయిందంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు.

# తెలంగాణలో ఏర్పడేది డబుల్ ఇంజిన్ సర్కారే
## - రాంచందర్ రావు

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ నేతృత్వంలో 'డబుల్ ఇంజిన్ ప్రభుత్వం' ఏర్పాటు కావడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. దక్షిణ తెలంగాణలో బీజేపీ క్రమంగా బలోపేతం కావడం శుభపరిణామమని, చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో పార్టీలోకి చేరుతుండటం మార్పుకు సంకేతమని పేర్కొన్నారు. సనాతన ధర్మాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్న ఆయన... అనేక దేశాలు క్రిస్టియన్, ముస్లిం దేశాలుగా మారినా సనాతన ధర్మాన్ని ఏ శక్తీ నిర్మూలించలేకపోయిందని అన్నారు. ప్రస్తుతం యువజన ఉద్యమాల ముసుగులో విదేశీ నిధులు సేకరిస్తూ దేశాన్ని విభజించేందుకు కొన్ని కుట్రలు సాగుతున్నాయని, దేశ సమగ్రతను కాపాడుకోవడానికి ప్రజలంతా ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని రాంచందర్ రావు తీవ్రంగా ఖండించారు. ఇది ప్రతి పదేళ్లకు ఒకసారి సాధారణంగా జరిగే ప్రక్రియ మాత్రమేనని, దీనిని అడ్డుపెట్టుకుని అనవసర భయాందోళనలు సృష్టించేందుకు యత్నిస్తున్నారని హెచ్చరించారు. దేశ భద్రత విషయంలో ఎలాంటి ఒడిదుడుకులను సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# తెలంగాణ టీవీ అవార్డులకు పీవీ పేరు..?
## - మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణలో టెలివిజన్ రంగానికి ప్రత్యేక గుర్తింపు కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. బుల్లితెర కళాకారులు, సాంకేతిక నిపుణులను ప్రోత్సహించేలా టెలివిజన్ అవార్డులను ప్రవేశపెట్టే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అవార్డులకు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. టెలివిజన్ అవార్డు కమిటీ ప్రతినిధులతో మంత్రి సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అవార్డుల లోగో, కేటగిరీలు, పేరుపై విస్తృతంగా చర్చించారు. తెలంగాణ సంస్కృతి, ఆత్మను ప్రతిబింబించేలా లోగో, పేరు ఉండాలని మంత్రి సూచించారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరును అవార్డులకు పెట్టే ప్రతిపాదనను పరిశీలిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. అవార్డుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. అందుకు అవసరమైన సమగ్ర మార్గదర్శకాలను త్వరగా సిద్ధం చేయాలని టెలివిజన్ అవార్డు కమిటీ సభ్యులకు ఆదేశించారు. ప్రభుత్వ నిర్ణయంపై బుల్లితెర రంగానికి చెందిన నటీనటులు, సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హైదరాబాద్ పోలీసుల అదుపులో ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి!

**మొదటిపేజీ తరువాయి..** మహిళా ట్రైనీ ఐపీఎస్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో ఆయన్ను గుర్తించిన పోలీసులు, అనంతరం హైదరాబాద్‌లోని అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ శివరాంపల్లిలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న ట్రైనీ ఐపీఎస్ అధికారిణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 18న అత్తాపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. శిక్షణ సమయంలో ఉదయ్ కృష్ణారెడ్డి తనను లైంగికంగా వేధించాడని, దాడికి పాల్పడటంతో పాటు వెంబడించి బెదిరించాడని ఆమె తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు తెలియకుండా ప్రైవేట్ వీడియోలు తీసి, వాటిని తన భర్తకు పంపి బ్లాక్ మెయిల్ చేశారని కూడా ఆమె ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) కింద లైంగిక వేధింపులు, దాడి, వెంబడించడం, అక్రమ నిర్బంధం, క్రిమినల్ బెదిరింపులతో పాటు ఐటీ చట్టంలోని పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీ వింగ్‌కు బదిలీ చేశారు. ప్రస్తుతం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ పర్యవేక్షణలో విచారణ కొనసాగుతోంది. తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని కోరుతూ ఉదయ్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా, ఆయనకు మధ్యంతర రక్షణ కల్పించేందుకు న్యాయస్థానం నిరాకరించింది. మరోవైపు, తాను పరారీలో లేనని, అనారోగ్యంతో ఉన్న తన నానమ్మను చూసేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా ఉళ్లపాలెం గ్రామానికి వెళ్లానని ఉదయ్ రెడ్డి మీడియాకు తెలిపారు. తనపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా అవాస్తవమని, విచారణకు పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కేసులో నమోదైన సెక్షన్లు, లభ్యమైన ఆధారాల ప్రకారం పారదర్శకంగా దర్యాప్తు జరుపుతామని రాజేంద్రనగర్ డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. అన్ని కోణాల్లోనూ విచారణ చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కాగా, అంతర్గత విచారణలో ప్రాథమికంగా తప్పు తేలడంతో జాతీయ పోలీస్ అకాడమీ ఇప్పటికే ఉదయ్ కృష్ణారెడ్డిని శిక్షణ నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

# పేపర్ లీకేజీల నిరోధానికి కఠిన చట్టం.. రూ.10 కోట్ల వరకు జరిమానా




**మొదటిపేజీ తరువాయి..** పార్లమెంటులో గత కొన్ని రోజులుగా నెలకొన్న ప్రతిష్ఠంభన తొలగిపోయింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు, ప్రవేశ పరీక్షల్లో పేపర్ లీకేజీలను అరికట్టడమే లక్ష్యంగా రూపొందించిన 'యాంటీ పేపర్ లీక్ బిల్లు'పై మంగళవారం లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది. నీట్ పేపర్ లీక్ వివాదంపై విపక్షాల ఆందోళనలతో స్తంభించిన సభా కార్యక్రమాలు తిరిగి యథాస్థితికి చేరుకున్నాయి. ఈ బిల్లును సోమవారం సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, మంగళవారం నాటి చర్చను ప్రారంభించారు. విద్యార్థులు, యువత భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు ఈ బిల్లు ఒక నిదర్శనమని ఆయన వ్యాఖ్యానించారు. పేపర్ లీకేజీలు ప్రస్తుతం వ్యవస్థీకృత నేరాలుగా మారాయని, గత ప్రభుత్వాల హయాం లోనూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని ఆయన గుర్తుచేశారు. నూతన నిబంధనల ప్రకారం, పేపర్ లీకేజీలకు పాల్పడే వ్యక్తులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ. 50 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత ముఠాల విషయంలో కనీసం ఏడేళ్ల జైలు శిక్ష, గరిష్ఠంగా రూ. 10 కోట్ల జరిమానా విధించేలా సవరణలు ప్రతిపాదించినట్లు మంత్రి వెల్లడించారు. ఈ కేసుల దర్యాప్తును రెండు నెలల్లోనే పూర్తి చేయాలని, ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ద్వారా మూడు నెలల్లో పు తీర్పు వెలువడేలా బిల్లులో నిబంధనలను పొందుపరిచినట్లు ఆయన వివరించారు.

## కూకట్‌పల్లి మెట్రో పిల్లర్ A797 వద్ద ప్రమాద ఘంటికలు.. అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక

**కూకట్‌పల్లి, జూలై 28, నేటి శుభోదయ :** కూకట్‌పల్లి మెట్రో స్టేషన్ సమీపంలోని మెట్రో పిల్లర్ నంబర్ A797 వద్ద మెయిన్ రోడ్డుపై ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. రోడ్డు పక్కన లోతైన గుంతలు ఏర్పడటంతో పాటు డ్రైనేజ్ భాగం తెరిచి ఉండటం వాహనదారులు, పాదచారులకు తీవ్ర ప్రమాదంగా మారింది.ప్రస్తుతం ప్రమాదకర ప్రాంతం చుట్టూ తెలంగాణ ట్రాఫిక్ పోలీసులు తాత్కాలికంగా బారికేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ, నిత్యం భారీగా వాహన రాకపోకలు జరిగే ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు, కార్లు, బస్సులు ప్రయాణిస్తుండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వర్షపు నీరు గుంతల్లో నిల్వ ఉండటంతో వాటి లోతు స్పష్టంగా కనిపించక వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ ప్రాంతం మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సంబంధిత జీహెచ్ఎంసీ, హైదరాబాద్ మెట్రో, ట్రాఫిక్ పోలీసు శాఖ అధికారులు వెంటనే స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టి ప్రజల భద్రతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు.





## రిటైర్డ్ సీఐ సి.హెచ్ బాబురావుకు విశ్రాంత పోలీసు అధికారుల సంఘం ఘన నివాళి

- కుటుంబానికి రూ 25 వేల ఆర్థిక సహాయం అందజేత

**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** రిటైర్డ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్. బాబురావు అకాల మరణం పట్ల విశ్రాంత పోలీసు అధికారుల సంఘం సభ్యులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన భౌతిక దేహానికి పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.సంఘం నాయకులు మాట్లాడుతూ పోలీసు శాఖలో బాబురావు నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవా దృక్పథంతో విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన మరణం పోలీసు కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.మృతుని కుటుంబానికి అండగా నిలుస్తూ, విశ్రాంత పోలీసు అధికారుల సంఘం తరపున రూ 25,000 ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ఎల్లప్పుడూ పోలీసు కుటుంబాల సంక్షేమానికి అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారుల సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే వైరా, రాములు నాయక్, ప్రధాన కార్యదర్శి రుద్ర వెంకటనారాయణ, కోశాధికారి కే. సోమయ్య, విశ్రాంత సీఐలు జె. నరసింహారెడ్డి, వై. సుధాకర్, నాగయ్య, బత్తుల నాగేశ్వరరావు, సంజీవరావు, కే. నరసింహారావు, బి డి కె రత్నం,కే. శివాజీ, కోటేశ్వరరావు, ప్రభుదాస్ సి.హెచ్. రంగారావు,తో పాటు సంఘ కార్యవర్గ సభ్యులు, పలువురు విశ్రాంత పోలీసు అధికారులు పాలొని బాబురావుకు ఘనంగా నీవాళులర్పించారు.





## ఆరోగ్యశ్రీ పేరుతో దోపిడీ?

- వైద్య నిర్లక్ష్యంతో ప్రాణం బలి?
- వశిష్ట ఆస్పత్రిపై బాధిత కుటుంబం తీవ్ర ఆరోపణలు

**ఖమ్మం, జులై 28, నేటి శుభోదయ :** ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత వైద్యం అందిస్తామని చెప్పి రోగి నుంచి డబ్బులు వసూలు చేయడమే కాకుండా, అత్యవసర పరిస్థితిలో సరైన వైద్య సేవలు అందించకపోవడం వల్ల ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని బాధిత కుటుంబం తీవ్ర ఆరోపణలు చేస్తోంది. ఈ ఘటన ఖమ్మం నగరంలోని వశిష్ట మల్టీ స్పెషాలిటీ క్రిటికల్ కేర్ ఆస్పత్రిలో చోటుచేసుకుందని బాధితులు పేర్కొన్నారు.బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలోని నరసింహపురానికి చెందిన మిరియాల కొండలరావు (60) వెన్నెముకలో సి 5, సి 6 ఎముకలు పెరగడంతో శస్త్రచికిత్స కోసం ఈ ఏడాది మే 30న వశిష్ట ఆస్పత్రిలో చేరారు. జూన్ 3న న్యూరో సర్జన్ డాక్టర్ పి. నాగేంద్ర శస్త్రచికిత్స నిర్వహించగా, జూన్ 11న ఆరోగ్యశ్రీ కింద డిశ్చార్జ్ చేశారు.అయితే అదే రోజు సాయంత్రం కొండలరావు ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని, అత్యవసర వైద్య సేవలు అవసరమైన సమయంలో సంబంధిత నిపుణులైన వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పరిస్థితి మరింత దిగజారిందని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఊపిరితిత్తుల్లో ద్రవం అధికంగా చేరినప్పటికీ పల్మనాలజీ వైద్యుడు లేకపోవడం వల్ల సకాలంలో చికిత్స అందలేదని వారు వాపోయారు.దీంతో రోగి కుమారుడు మిరియాల నాగేశ్వరరావు వెంటనే మమత ఆస్పత్రికి తరలించగా, అక్కడి వైద్యులు అత్యవసర చికిత్స అందించినప్పటికీ పరిస్థితి అదుపులోకి రాక జూన్ 22న కొండలరావు మృతి చెందినట్లు తెలిపారు. ఇది సహజ మరణం కాదు. వైద్య నిర్లక్ష్యమే కారణం" అంటూ బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తోంది. తండ్రి మృతికి కారణమైన వశిష్ట ఆస్పత్రి యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా కలెక్టర్, ఆరోగ్యశ్రీ అధికారులు, అలాగే ఖమ్మం రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.ఇంకా ఒక సంచలన ఆరోపణను కూడా కుటుంబ సభ్యులు చేశారు. ఆరోగ్యశ్రీ కింద పూర్తి ఉచిత వైద్యం అందుతుందని చెప్పి కూడా ఆస్పత్రి యాజమాన్యం రూ 20,000ను ఫోన్‌పే ద్వారా వసూలు చేసిందని ఆరోపించారు. అనంతరం ఈ విషయంపై ఆరోగ్యశ్రీ అధికారులు వివరణ కోరగా, "రోగి ఫోన్‌పే ద్వారా డబ్బులు చెల్లించి, అదే మొత్తాన్ని నగదు రూపంలో తిరిగి తీసుకున్నారు" అంటూ ఆస్పత్రి యాజమాన్యం తప్పుడు సమాధానం చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసిందని బాధితులు ఆరోపించారు.ప్రజల ప్రాణాలతో వ్యాపారం చేస్తున్నారా?ఆరోగ్యశ్రీ వంటి ప్రజల ప్రాణాలను కాపాడే సంక్షేమ పథకాన్ని కొందరు ప్రైవేట్ ఆస్పత్రులు ఆదాయ వనరుగా మార్చుకుంటున్నారనే విమర్శలు ఈ ఘటనతో మరోసారి బలపడుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో నిపుణులైన వైద్యులు లేకపోవడం, ఉచిత వైద్యం పేరుతో డబ్బులు వసూలు చేయడం, అనంతరం బాధ్యత నుంచి తప్పించుకునే ప్రయత్నం చేయడం వంటి ఆరోపణలు నిజమైతే ఇది అత్యంత తీవ్రమైన విషయం.ప్రభుత్వం తక్షణమే స్పందించాలిఈ ఘటనపై జిల్లా యంత్రాంగం, ఆరోగ్యశాఖ, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే సంబంధిత ఆస్పత్రి యాజమాన్యం, బాధ్యులైన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.







## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి : సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, జులై 28, నేటి శుభోదయ :** పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి మరియు వన సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు వచ్చి మొక్కలు నాటాలని ధర్పల్లి గ్రామ సర్పంచ్ చెలిమెల శ్రీనివాస్, ఉపసర్పంచ్ ఎజ్జ శ్రీకాంత్ పిలుపునిచ్చారు.ధర్పల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన వన సంరక్షణ కార్యక్రమంలో భాగంగా వారు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి, దాన్ని జాగ్రత్తగా పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, పంచాయతీ సిబ్బంది శ్రావణ్, వినయ్‌గౌడ్‌తో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## శ్రీ గురు దత్తాత్రేయ ఆశ్రమంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, జులై 28, నేటి శుభోదయ :** మండల కేంద్రమైన ధర్పల్లి లోని రేకులపల్లి రోడ్డులో వెలసివున్న శ్రీ గురు దత్తాత్రేయ ఆశ్రమంలో ఈ నెల 29న గురుపౌర్ణమి మహోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో భాగంగా జులై 29వ తేదీన ఉదయం ధ్వజారోహణతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. అనంతరం విశేష యజ్ఞం, గురుపూజ, సత్సంగం, భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని నిర్వాహకులు వెల్లడించారు.ఈ పావన సందర్భంలో రేకులపల్లి రోడ్డులోని ఆశ్రమానికి భక్తులు మరియు గురుస్వాములు విశేష సంఖ్యలో తరలి వచ్చి, పూజా కార్యక్రమాల్లో పాల్గొని శ్రీ గురు దత్తాత్రేయ స్వామివారి దివ్య ఆశీస్సులు, గురుకృప పొందాలని నిర్వాహక కమిటీ సభ్యులు భక్తిపూర్వకంగా ఆహ్వానిస్తున్నారు.

## మానవ జీవనానికి మొక్కలు ఆధారం - పచ్చదనమే మన భవిష్యత్తు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, జులై 28, నేటి శుభోదయ**
ఎన్ జి సి ఎకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య★మానవ జీవనానికి మొక్కలు ఆధారమని, పచ్చదనమే మన భవిష్యత్తుకు మూలమని పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరంక్షించాలని సత్యశోధక్ పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అన్నారు. సత్యశోధక్ పాఠశాల నేషనల్ గ్రీన్ కార్ప్స (ఎన్ జి సి ) ఎకో క్లబ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి వివిధ రకాల మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ మానవ జీవనానికి మొక్కలు ఆధారమని అవి ప్రాణవాయువును అందిస్తూ కాలుష్యాన్ని తగ్గిస్తాయన్నారు. వర్షాలు కురవడానికి, నేల కోతను అరికట్టడానికి, భూగర్భ జలాలను పెంచడానికి చెట్లు ఎంతో దోహదపడతాయని, వాతావరణ మార్పులు, గ్లోబల్ వార్మింగ్ వంటి సమస్యలను ఎదుర్కోవడంలో చెట్లు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. పక్షులు, జంతువులకు ఆవాసం కల్పించి జీవవైవిధ్యాన్ని కాపాడతాయని,ఆరోగ్యకరమైన సమాజానికి పచ్చదనం తప్పనిసరని అందుకే ప్రతి విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన, పచ్చని పర్యావరణాన్ని అందించగలుగుతామని,మొక్కలు నాటడమే కాకుండా వాటిని పెంచి సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులకు మొక్కల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర, వాతావరణ మార్పులను ఎదుర్కోవడంలో చెట్ల అవసరాన్ని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు NGC ఎకో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కళాభవనానికి రూ.1.90 కోట్ల మంజూరు

### - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డికి పాలాభిషేకంతో కృతజ్ఞతలు





**మిడ్జిల్, జూలై 28, నేటి శుభోదయ :**
మిడ్జిల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1.90 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు, జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారికి అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మిడ్జిల్ మండల ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ కళాభవనాన్ని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా, విద్యా, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు. మిడ్జిల్ మండలానికి ఇది ఒక ఆదర్శ విజ్ఞాన కేంద్రంగా నిలవాలని ఆకాంక్షించారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజ అభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు కళాభవనం ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి, ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారికి మండల ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి, గ్రామ సర్పంచ్ ఎడ్ల శంకర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.డి. గౌస్, అంబేద్కర్ విజ్ఞాన సేవా సమితి అధ్యక్షుడు శారద వెంకటయ్య, బాలయ్య, దేవయ్య, సంఘ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువ నాయకులు మరియు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ 92వ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**వరంగల్, జూలై 28, నేటి శుభోదయ :**
తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి (ఆగస్ట్ 6)న సందర్భంగా వరంగల్ నగరంలోని కాశిబుగ్గ ఓసిటి దారి జంక్షన్ లో మంగళవారం ఆయన జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.కాశీబుగ్గ ఓసిటి జంక్షన్ లో టి.జేఏసీ నాయకులు ఆకెన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ 92వ జయంతి సందర్భంగా ఫోటో ఎగ్జిబిషన్ పోస్టర్ ను ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ మానవ వనరుల అభివృద్ధి వేదిక కన్వీనర్ డాక్టర్ కొణతం కృష్ణ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ..తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఎన్నో పోరాటాలు చేసిన తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఆగస్టు 6న హనుమకొండ కాకతీయ యూనివర్సిటీ ఎస్ డి ఎల్ సి మహిళ ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్ లో జరిగే జయంతి ఉత్సవాలకు తెలంగాణ వాదులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మేధావులు, డాక్టర్లు, లాయర్లు, ఇంజనీర్లు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి.జేఏసీ నాయకులు పెరుమాండ్ల లక్ష్మణ్, గంగుల దయాకర్, టి.ఎన్. స్వామి, గంజి సాంబయ్య, మార్తా ఆంజనేయులు, అమృత బిక్షపతి, వెంకటస్వామి, వెంగళ సురేష్, జంగం రాజనర్సు, మడిపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి బోనాల





**సంగారెడ్డి , జూలై 28, నేటి శుభోదయ :**
ఊరేగింపు★ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి తనయుడు చింత సాయినాథ్, మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి విజేందర్ రెడ్డి★సంగారెడ్డి పట్టణంలో నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల ఊరేగింపు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. సంగారెడ్డి ఐబీ నుంచి ప్రారంభమైన ఈ బోనాల ఊరేగింపు అస్తబల్ వరకు సంప్రదాయబద్ధంగా కొనసాగింది. డప్పు చప్పుళ్లు, భక్తిగీతాలు, పోతరాజుల విన్యాసాలు, మహిళల బోనాలతో ఊరేగింపు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ , మాజీ సీడీసీ చైర్మన్ కు కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి పాల్గొని శ్రీ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం బోనాల ఊరేగింపులో పాల్గొని భక్తులను పలకరించారు.వారితో కలిసి చిందులు వేస్తూ సందడి చేశారు... ఈ సందర్భంగా నిర్వాహకులు చింత సాయినాథ్ , కాసాల బుచ్చిరెడ్డి , విజేందర్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలందరికీ అమ్మవారి కటాక్షం లభించాలని, ప్రతి ఇంటా సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాసిని శ్రీకాంత్, రవి, అక్షయ్, అఖిల్, నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.

## రైతునేస్తం 100వ ఎపిసోడ్ విజయవంతం...

- ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితులపై నిపుణుల సూచనలు
- పూసగూడెం రైతు వేదికలో రైతులతో కలిసి వీక్షించిన కలెక్టర్ అంకిత్
- అత్యధికసార్లు కార్యక్రమాన్ని వీక్షించిన రైతులకు సత్కారం





**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 28, నేటి శుభోదయ :**
రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' కార్యక్రమం మంగళవారం విజయవంతంగా 100వ ఎపిసోడ్‌ను పూర్తి చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా 2,601 రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారం చేసిన ఈ కార్యక్రమంలో సుమారు మూడు లక్షల మంది రైతులు వర్చువల్‌గా పాల్గొని వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు, సలహాలను తెలుసుకున్నారు.100వ ఎపిసోడ్‌లో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సురేంద్రమోహన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల్లో అనుసరించాల్సిన వ్యవసాయ వ్యూహాలు, ప్రత్యామ్నాయ పంటల సాగు, నీటి సంరక్షణ, చీడ పీడల సమగ్ర యాజమాన్యం, పోషక నిర్వహణ, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై నిపుణులు రైతులకు అవగాహన కల్పించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం రైతు వేదికలో జిల్లా కలెక్టర్ అంకిత్ రైతులతో కలిసి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్న శాస్త్రీయ పద్ధతులను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. నీటి వినియోగంలో పొదుపు పాటిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా నష్టాలను తగ్గించుకోవడంతో పాటు మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.గత రెండున్నరేళ్లుగా నిర్వహిస్తున్న 'రైతునేస్తం' కార్యక్రమం రైతులకు శాస్త్రీయ వ్యవసాయంపై అవగాహన కల్పించడంలో సమర్థవంతమైన వేదికగా నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు. పంటల సాగుకు సంబంధించిన సందేహాలకు వ్యవసాయ శాస్త్రవేత్తల నుంచి నేరుగా సమాధానాలు పొందడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేయడంలో ఈ కార్యక్రమం విశేషంగా ఉపయోగ పడుతోందన్నారు.100 ఎపిసోడ్‌లు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా స్థాయిలో కార్యక్రమాన్ని అత్యధికసార్లు వీక్షించిన ముగ్గురు రైతులతో పాటు చురుకుగా పాల్గొన్న ఇద్దరు వ్యవసాయ విస్తరణ అధికారులను (ఏఈవోలు) జిల్లా కలెక్టర్ అంకిత్ జ్ఞాపికలతో సత్కరించి అభినందించారు. రైతులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## సామాజిక సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం - విప్పలమడకకు ఫ్రీజర్ బాక్స్ వితరణ

### చేతిపంపు ప్రారంభోత్సవం బ్యాగ్స్ పంపిణీ





**వైరా , జూలై 28,, నేటి శుభోదయ :**
సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడమే వైరా లయన్స్ క్లబ్ లక్ష్యమని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్, కాంగ్రెస్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కాపా మురళీకృష్ణ అన్నారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాపా మురళీకృష్ణ జన్మదినం సందర్భంగా వేద పాఠశాల గోశాలలోపూజలు నిర్వహించారు అనంతరంవైరా మండలంలోని విప్పలమడక గ్రామానికి మంగళవారం ఫ్రీజర్ బాక్స్ ను ఉచితంగా ఇచ్చారు. అదేవిధంగా విప్పలమడక గ్రామంలోని ఎస్సీ స్మశాన వాటికలో ఏర్పాటుచేసిన చేతిపంపును, ఫ్రీజర్ బాక్స్ భద్రపరిచేందుకు నిర్మించిన గదిని కాపా మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేడా సంపత్ అధ్యక్షతన జరిగిన సభలో కాపా మురళీకృష్ణ ప్రసంగించారు. వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విప్పలమడక గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవతోనే మానవక జన్మకు సార్ధకత లభిస్తుందని చెప్పారు. తన జన్మదినం సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. మేడా శంకరయ్య – సుశీలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విప్పలమడకలో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ముందుగా గ్రామంలోని సిఎస్ఐ చర్చిలో మురళీకృష్ణ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన కేక్ కట్ చేసి గ్రామస్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామస్తులు మురళీకృష్ణకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు అనంతరం బీసీ కాలనీలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నందు పిల్లలకు బ్యాగ్స్ అందించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాంబాబు, ఎల్సిఎఫ్ఐ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్, రీజనల్ సెక్రెటరీ వై బుచ్చిరామారావు, జిల్లా క్యాబినెట్ జాయింట్ ట్రెజరర్ పెనుగొండ ఉపేందర్ రావు రీజియన్ చైర్మన్ నూకల శ్రీనివాసరావు వైరాకుల అధ్యక్షులు కొల్లా రాంబాబు విప్పలమడక మాజీ సర్పంచ్లు పారుపల్లి కృష్ణారావు, తుమ్మల జానుపాపయ్య, మాజీ ఎంపీటీసీ ఆకుల ప్రసాద్, సోమలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వీరపనేని చెన్న కేశవరావు, ఉప సర్పంచ్ బూర్గు లూర్దమ్మా, న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భుమేశ్వరరావు, గ్రామ కార్యదర్శి నాగేశ్వరరావు, కాంగ్రెస్ గ్రామ అధ్యకుడు కొల్లికొండ వీరభద్రరావు, లయన్స్ క్లబ్ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు,ఎపూరి రాజారావు చింతలపూడి వెంకటేశ్వరరావు, ఉయ్యూరు రామకృష్ణ, గంగవరపు కిషన్, పువ్వాడ రాము, వార్డు సభ్యులు ముత్తమాల నాగజ్యోతి, పారుపల్లి నిఖిత, ముత్తమాల దేవానందం, కాశిమాల సామేలు, బూర్గు నందిని, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలతో ముందుకు సాగాలి : కలెక్టర్ అంకిత్ అంకిత్

- ఎల్‌నీనో ప్రభావానికి ముందస్తు కార్యాచరణ అవసరం
- భూగర్భ జలాల సంరక్షణకు జలసిరి కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలి



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 28, నేటి శుభోదయ :**
గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించి గ్రామాల అభివృద్ధికి సమన్వయంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్వహిస్తున్న మండల ప్రజా పరిషత్ సాధారణ సమావేశాల సందర్భంగా మంగళవారం జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.మండలంలోని 23 గ్రామపంచాయతీల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు, భవిష్యత్ కార్యాచరణపై అధికారులు, సర్పంచులతో విస్తృతంగా చర్చించారు. జలసిరి కార్యక్రమం కింద ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ మరుగుదొడ్లు, ఫారం పాండ్లు, పర్‌కొలేషన్ ట్యాంకుల నిర్మాణం, అలాగే ఎల్‌నీనో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో సుమారు 40 మిల్లీమీటర్ల వర్షపాతం లోటు నమోదైందన్నారు. గత నాలుగేళ్లుగా సాధారణం కంటే అధిక వర్షాలు కురిసినప్పటికీ, ఈ ఏడాది పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. దాదాపు 25 సంవత్సరాల తర్వాత ఎల్‌నీనో ప్రభావంతో అధిక ఉష్ణోగ్రతలు, వేడి తీవ్రత పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ, నీటిపారుదల, పశుసంవర్ధక, విద్య తదితర శాఖలు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నాయని తెలిపారు. మండల స్థాయి సమావేశాల్లో వచ్చిన సూచనల ఆధారంగా జిల్లాకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనున్నట్లు వెల్లడించారు.రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్, మొక్కజొన్న, పప్పుధాన్యాలు, ఇతర ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు సుమారు 25 సంవత్సరాలపాటు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. పత్తి, కూరగాయలు వంటి మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలను ప్రోత్సహిస్తూ రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.భూగర్భ జలాల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్న కలెక్టర్, ప్రతి గ్రామంలో ఫారం పాండ్లు, పర్‌కొల ◌ాషన్ ట్యాంకులు, ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసేలా పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రాల పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.జడ్పీ సీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ, జూలూరుపాడు మండలానికి 99 ఫారం పాండ్ల నిర్మాణ లక్ష్యం నిర్దేశించగా ఇప్పటివరకు 29 ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం నాలుగు ఫారం పాండ్లు ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికారులు, సర్పంచులు రైతులకు అవగాహన కల్పించి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసీల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

బుధవారం | హైదరాబాద్
29 - 07 - 2026
www.netisubhodaya.com
నేటి శుభోదయ



# ఎలినినో ప్రభావం వల్ల వరి పంట వద్దు-రైతులందరూ ఆరుతడి పంటలు పండించాలి




- మంతన్ గౌరెల్లి సర్పంచ్ అరవింద్ నాయక్
- యాచారం మండలం వ్యవసాయ అధికారి రవినాథ్

**ఇబ్రహీంపట్నం, జూలై 28, నేటి శుభోదయ :** యాచారం మండలంలోని మంగళవారం మంతంగౌరెల్లిలో ఎలినినో, జలసిరి గ్రామ సభ కార్యక్రమంలో రైతులు ఎక్కువ నీరు అవసరమైనటువంటి వరి పంటలను తగ్గించుకొని అందులో ఆరుతడి పంటలుగా కందులు, పెసర్లు, మినిములు, సజ్జలు, నువ్వులు, కూరగాయ పంటలు లాంటివి వేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనలు పాటించి, తగిన పంటలు వేసుకోవాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతులు కంది, పెసర, మినుము, కూరగాయలు వంటి తక్కువ నీటి అవసరమున్న ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని, నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్ మరియు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రోత్సాహం అందిస్తోందని, జలసిరిలో భాగంగా ఇంకుడు గుంతల్లో వంటి నీటి సంరక్షణ పద్ధతులు పాటించాలని రైతులకు సూచించారు. అలాగే ఎల్‌నినోపై రైతులకు అవగాహనలో రైతులు ఫారంపౌండ్ కొరకు ప్రభుత్వ ఉచిత సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు. కూరగాయ పంటలు వేసుకొనే రైతులు డ్రిప్,సబ్సిడీలు వినియోగిం చూకోవాలి.ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచ్, ఉపసర్పంచు, వార్డు మెంబెర్స్, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారు నవ్య , ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించిన మమతా రెడ్డి

**మల్కాజ్‌గిరి, జూలై 28, నేటి శుభోదయ :** మల్కాజ్‌గిరి నియోజకవర్గం ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సతీమణి మమతా రెడ్డి, కుమార్తె శ్రేయ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా నల్లపోచమ్మ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకుని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మురుగేష్, ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్, కేబుల్ రమేష్, ఉపేందర్, జంగారాజు, వెంకటేష్, శ్రీనివాస్, లక్ష్మణ్, నజీర్, నర్సింగ్‌రావు,



శ్రీధర్, అరుణ్, ఉమాపతి, విక్రమ్, శ్రీకాంత్, రంగమ్మ, మాధవి, స్థానిక మహిళలు, భక్తులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# బీజేపీ నేత అనిల్ గుప్తా బీఆర్ఎస్‌లో చేరిక

**మల్కాజ్‌గిరి, జూలై 28, నేటి శుభోదయ :** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్ కాలనీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మాశెట్టి అనిల్ గుప్తా మంగళవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆయనను ఆహ్వానించారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని అన్నారు. రానున్న రోజుల్లో వివిధ పార్టీలకు చెందిన యువత, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరనున్నారని పేర్కొన్నారు.అనిల్ గుప్తా మాట్లాడుతూ, ఎమ్మెల్యే నాయకత్వంపై విశ్వాసంతో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. త్వరలో తన అనుచరులు, స్నేహితులతో కలిసి మరిన్ని చేరికలు ఉంటాయని వెల్లడించారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రాము యాదవ్, బైరు అనిల్, హేమంత్ పటేల్, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి,



నర్సింగ్, జక్కుల కిరణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం కల్పించాలి

## -శిలాఫలకాల మీద పేర్లు పెట్టాలి,స్టాండింగ్ కమిటీలలో వైస్ చైర్మన్ హోదా ఇవ్వాలి

**నిజామాబాద్, జూలై 28, నేటి శుభోదయ :** ఉప సర్పంచ్ లకు గౌరవ వేతనం కల్పిస్తూ,ప్రారంభోత్సవాల శిలాఫలకాల మీద పేర్లు పెట్టాలని,స్టాండింగ్ కమిటీలలో వైస్ చైర్మన్ హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.మంగళవారం రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు వికార్ పాషా ఆధ్వర్యంలో జిల్లాలోని ఉప సర్పంచులు జిల్లా సమికృత భవన సముదాయంలో డి ఆర్ ఒ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ పంచాయతీలలో ప్రజాస్వామ్యం పారదర్శకత,సమిష్టి బాధ్యత అమలు కోసం పలు అధికారాలు క ల్పించ బ డ్డాయ న్నారు. ముఖ్ యంగా చట్టంలోని సెక్షన్ 38 ప్రకారం సర్పంచ్ గైర్హాజరైనప్పుడు లేదా పదవి ఖాళీ అయినప్పుడు,విధులు నిర్వహించలేని పరిస్థితులలో ఉప సర్పంచ్ కు సర్పంచ్ అధికారాలు వినియోగించుకునే హక్కు కల్పించబడినదన్నారు.ఈ విధానం వలన గ్రామపంచాయతీలో అవినీతి నియంత్రణ బాధ్యతాయుత పాలన,ప్రజా ధనం సరైన వినియోగం సాధ్యమవుతుందన్నారు.ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్లు కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులేనని,ప్రభుత్వ కార్యక్రమాలు,సం



క్షేమ పథకాల అమలు,పంచాయతీ పరిపాలనలో వారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.అయినగాని వారు నిర్వహిస్తున్న సేవలకు తగిన గౌరవ వేతనం లేకపోవడం చాలా బాధాకరమన్నారు.ఉపసర్పంచ్లకు 5000 /-,వార్డు సభ్యులకు 3000/- రూపాయలను ప్రభుత్వం గౌరవ వేతనంగా కల్పించాలని రాష్ట్ర ఫోరమ్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.అదే విధంగా గ్రామపంచాయతీ తీర్మానాల పత్రాల మీద ఉపసర్పంచ్లకు కూడా సంతకం చేసే హక్కు కల్పించాలన్నారు.శిలాఫలకాల మీద ఉపసర్పంచ్ ల పేర్లు కూడా చేర్చాలన్నారు.అంతేకాక మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశాలకు ఉపసర్పంచ్లను కూడా ఆహ్వానించాలని,గ్రామ పంచాయతీలోని వివిధ స్టాండింగ్ కమిటీలలో సర్పంచ్ ను



చైర్మన్ గా గుర్తించినప్పుడు,ఉపసర్పంచ్ ను వైస్ చైర్మన్ గా గుర్తించాలన్నారు.దీని వలన గ్రామ పాలనలో సమిష్టి బాధ్యత పారదర్శకత,ప్రజాస్వామ్య విధానం మరింత బలోపేతం అవుతాయన్నారు.గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ లకు ఎంత బాధ్యత ఉందో ఉప సర్పంచ్ లకు అంతే బాధ్యత ఉందన్నారు.ఉపసర్పంచ్ కు అధికారాలు,గౌరవవేతనం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు మహేష్,జిల్లాలోని వివిధ గ్రామాల ఉప సర్పంచులు ,నాయకులు పాల్గొన్నారు.

# సదాశివపేటలో అంగరంగ వైభవంగా నగర సంకీర్తన కార్యక్రమాలు



**సంగారెడ్డి , జూలై 28, నేటి శుభోదయ :** నగర సంకీర్తన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శ్రీ చెన్న బసవేశ్వర మందిరంలో హనుమాన్ చాలీసా, లింగాష్టక పారాయణ నిర్వహించడం జరిగింది గత రెండు సంవత్సరాలుగా ప్రతి మంగళవారం ఒక మందిరంలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ గారు శ్రీ చెన్న బసవేశ్వర మందిరం అధ్యక్షుడు జీర్లపల్లి వెంకన్న గారు ఆలయ అర్చకులు అశోక్ స్వామి గారు కమిటీ సభ్యులు దోనూర్ పాండురంగారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాచన్నా స్వామి ప్రేమ్ కుమార్, త్రిమూర్తి, వరుణ్ మల్లికార్జున్, అనిల్ కుమార్, మహావీర్ మరియు మహిళా సభ్యులు సరిత, భాభిత, చైతన్య, అశ్విని, పద్మ, జగదంబ తదితరులు పాల్గొన్నారు.

# పట్నం కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు



**షాబాద్, జులై 28, నేటి శుభోదయ :** మాతృవియోగాన్ని ఎదుర్కొన్న పట్నం కుటుంబాన్ని బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు మంగళవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలోని పట్నం అవినాష్ రెడ్డి నివాసంలో మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌లు రుక్కమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... గత వారం రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో రుక్కమ్మను పలకరించినప్పుడు ఉత్సాహంగా మాట్లాడిందని తెలిపారు. ఇంతలోనే ఇలా జరగడం చాలా బాధాకరమని అన్నారు. పట్నం మహేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, అవినాష్ రెడ్డి తో పాటు కుటుంబ సభ్యులు సునీతా రెడ్డి, నీరజా రెడ్డి, సృతి రెడ్డి, పుల్ల నర్మదా రెడ్డి అందరిని ఆప్యాయంగా పలకరించి వారికి మనోధైర్యం తెలిపారు.పట్నం కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ రుక్కమ్మ ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ భగవంతున్ని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, మహేష్ రెడ్డి, ధర్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, మాజీ డీసీసీబీ చైర్మన్ కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, కొలన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు మహిపాల్, యాదగిరి, షాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి సీఐగా విజయ్ కుమార్ బాధ్యతలు

## - ఈవో డబ్ల్యూలో విశిష్ట సేవలందించిన అధికారికి కీలక బాధ్యతలు




**మల్కాజిగిరి, జూలై 28, నేటి శుభోదయ :** మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా విజయ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆర్థిక నేరాల విభాగం (ఈవో డబ్ల్యూ)లో విధులు నిర్వహించిన ఆయన, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మల్కాజిగిరి సీఐగా నియమితులయ్యారు.ఉప్పల్ సీసీఎస్‌లో పనిచేసిన సమయంలో పలు కీలక కేసులను ఛేదించి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం ఈవో డబ్ల్యూలో సేవలందిస్తూ ఆర్థిక నేరాల దర్యాప్తులో ప్రతిభ కనబరిచారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శకమైన పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇస్తానన్నారు. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపడతానని తెలిపారు. ప్రజల సహకారంతో మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఇందూరు కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టండి - సీడీఎంఏ శ్రీదేవిని కలిసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్.



**నిజామాబాద్, జూలై 28, నేటి శుభోదయ :** నిజామాబాద్ కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా కోరారు. సీడీఎ ంఏ శ్రీదేవిని హైదరాబాద్ లోని కార్యాలయంలో కలిసి పలు అంశాలపై మాట్లాడారు.ప్రధానంగా అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పై దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందూరు అభివృద్ధి కొరకు నిధులను విడుదల చేయాలని కోరారు.అలాగే కార్పొరేషన్ కు రావాల్సిన జనరల్ ఫండ్,ఇతర పనులను మంజూరు చేయాలన్నారు.

## లక్ష్మీనారాయణ హోమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి, జూలై 28, నేటి శుభోదయ :** కాకతీయనగర్ డివిజన్ పరిధిలోని సమతనగర్ కాలనీలో నిర్వహించిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి హోమం, ప్రత్యేక పూజల్లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకుడు ముద్దం సంపత్ యాదవ్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం కుటుంబ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే, లక్ష్మీనారాయణ స్వామి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మేంద్ర యాదవ్, సంపత్ యాదవ్, కుటుంబ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## బీఎల్ఓలకు వేతనాలు, సదుపాయాలు కల్పించాలి : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్‌గిరి, జూలై 28, నేటి శుభోదయ :** గౌతమ్‌నగర్ డివిజన్ పరిధిలోని వాణినగర్‌లో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. బీఎల్ఓలు, బీఎల్ఏలతో మాట్లాడి ప్రక్రియ పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఓటరు జాబితా డిజిటలైజేషన్‌ను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బీఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, వారికి తగిన వేతనాలు చెల్లించడంతో పాటు అవసరమైన కనీస సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ మాను చౌదరి, మల్కాజ్‌గిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానాకు ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రక్రియలో బీఎల్ఓల పాత్ర కీలకమని, వారికి అవసరమైన ప్రోత్సాహం, సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని

## ఈ-కేవైసీ పూర్తి చేయని 5.52 లక్షల రేషన్ కార్డుదారులు.. జూలై 31లోగా నమోదు చేసుకోవాలి

**మల్కాజ్‌గిరి, జూలై 28, నేటి శుభోదయ :** మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లాలో రేషన్ కార్డుదారుల ఈ–కేవైసీ నమోదు ప్రక్రియను వేగవంతం చేసినట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో మొత్తం 22,60,451 మంది రేషన్ కార్డు సభ్యులు ఉండగా, ఇప్పటివరకు 17,07,731 మంది ఈ–కేవైసీ పూర్తి చేశారని వెల్లడించారు. మరో 5,52,720 మంది సభ్యులు ఇంకా నమోదు పూర్తి చేయాల్సి ఉందని పేర్కొన్నారు.కమీషనర్, పౌర సరఫరాల శాఖ ఆదేశాల మేరకు ఈ–కేవైసీ పురోగతిపై నిరంతరం సమీక్షా సమావేశాలు, డీలర్లతో టెలీకాన్ఫరెన్సులు నిర్వహిస్తూ జిల్లా వ్యాప్తంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఈ–కేవైసీ పూర్తి చేయని రేషన్ కార్డుదారులు తమకు సమీపంలోని చౌకధరల దుకాణాన్ని సందర్శించి ఈ నెల 31లోగా తప్పనిసరిగా నమోదు పూర్తి చేసుకోవాలని అధికారులు కోరారు. అలాగే నెలాఖరు వరకు అన్ని రేషన్ దుకాణాలను తెరిచి ఉంచి, ఈ–కేవైసీ కోసం వచ్చే కార్డుదారులకు అవసరమైన సహకారం అందించాలని డీలర్లను ఆదేశించినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు.

## ఉద్యోగాలలో ప్రతిభ సాధించిన యువకుడికి సన్మానం -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, జూలై 28, నేటి శుభోదయ :** మంచాల మండలంలోని యువకుడు ఒకేసారి ఐదు ఉద్యోగాలు సాధించిన ఆరుట్ల గ్రామస్తుడు చిందం అంజన్ కుమార్ ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన చిందం సుగుణమ్మ కృష్ణయ్యల కుమారుడు అంజన్ కుమార్ ఒకేసారి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించగా మంగళవారం వారం రోజున కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ఆ యువకుడిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించిన అంజన్ కుమార్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని తెలంగాణ గ్రామీణ బ్యాంకు క్లర్క్,హైకోర్టు ఫీల్డ్ అసిస్టెంట్, రెండు రైల్వే ఎన్ టి సి పి ఉద్యోగాలు టీజీ ఎస్ఆర్టిసి సూపరిండెంట్ ఇలా ఒకేసారి ఐదు ప్రభుత్వ కొలువులు సాధించడం గర్వకారణం అని అన్నారు నేటి యువత అంజన్ కుమార్ ని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని అన్నారు చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో నడుస్తూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆదిశగా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య మార సురేష్ వస్పరి కుమార్ ఎండి అశ్రఫ్ కోరె పాండు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపూర్ కాలనీ పాఠశాలలో - రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమ బృందం సందర్శన



**సంగారెడ్డి, జూలై 28, నేటి శుభోదయ :** సదాశివపేట మండలం లోని నిజాంపూర్ కాలనీ ప్రాథమిక పాఠశాలను రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం–యం.హెచ్.టి (ఎ) సదాశివపేట వైద్య బృందం మంగళవారం సందర్శించి,పాఠశాల విద్యార్థులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించింది.ఈ సందర్శన సందర్భంగా రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం వైద్యాధికారి డా.మెహనాజ్ మాట్లాడుతూ, పాఠశాలలోని అందరు విద్యార్థులు ఆరోగ్యంగా మరియు క్రమశిక్షణతో ఉన్నారని తెలిపారు.విద్యార్థులలోఎటువంటి వ్యాధి లక్షణాలు గానీ, పోషకాహార లోపాలు గానీ గుర్తించలేదని స్పష్టం చేశారు.పాఠశాలలో చాలా మంచి వాతావరణం ఉందని, పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల కోసం అద్భుతమైన కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఉపాధ్యాయుల సేవలను పొగడ డానికి మాటలు చాలవని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల ఆరోగ్యం పట్ల చూపుతున్న శ్రద్ధ అభినందనీయమని రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం బృందం పేర్కొంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, ఉపాధ్యాయులు నవనీత, సునీత, సిబ్బంది వరలక్ష్మి , సంయుక్త పాల్గొన్నారు.

## ఆర్కేపురంలో బీఆర్ఎస్‌కు బలం.. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో భారీ చేరికలు



**మల్కాజ్‌గిరి, జూలై 28, నేటి శుభోదయ :** మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి బలోపేతానికి చేరికలు కొనసాగుతున్నాయి. నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని ఆర్కేపురానికి చెందిన ఆకాష్, కిరణ్ కుమార్, అనిల్‌తో పాటు పలువురు బస్తీవాసులు మంగళవారం మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ పనిచేస్తోందని అన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారంలో పార్టీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లి ప్రజల్లో మరింత విశ్వాసం పెంచాలని కోరారు.బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణతో వివిధ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున యువత, స్థానికులు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీలో చేరే ప్రతి కార్యకర్తకు సముచిత గుర్తింపు, బాధ్యతలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.పార్టీలో చేరిన ఆకాష్, కిరణ్ కుమార్, అనిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రవీందర్, సుమన్ గౌడ్, విజయరెడ్డి, ఆర్కేపురం బస్తీవాసులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు -బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి



**నిజామాబాద్ , జూలై 28, నేటి శుభోదయ :** ఇందూరు బీజేవైఎం ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాలల్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థుల నుంచి సంతకాల సేకరణ,మిస్ కాల్ ఉద్యమం ప్రారంభించారు.బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి మాట్లాడుతూ..రాష్ట్రంలోని విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించిందని అన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో వేలాది మంది విద్యార్థులు చదువును కొనసాగించలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల కోసం విద్యార్థులపై ఒత్తిడి తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు అప్పులు చేసి చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల విద్య హక్కును కాపాడాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం బాధాకరమని,పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడడం మానుకుని విద్యా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.లేని యెడల ఇందూరు జిల్లాలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అన్నారు.ఈ ప్రభుత్వనికి విద్యార్థుల ఉసురు తాగుల్తది అని అన్నారు.బీజేవైఎం జిల్లా అధ్యక్షులు వంశీ గౌడ్ మాట్లాడుతూ..విద్యార్థుల సమస్యలపై బీజేవైఎం నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు.సంతకాల సేకరణ ద్వారా విద్యార్థుల గళాన్ని ప్రభుత్వానికి వినిపిస్తున్నామని,ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే బీజేపీ,బీజేవైఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా,రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులతో కలిసి భారీ ఆందోళనలు,ధర్నాలు,నిరసన కార్యక్రమాలు చేపట్టి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం తెలంగాణ రాష్ట్ర–కోశాధికారి అమంద్ విజయ్ కృష్ణ,బీజేపీ జిల్లా నాయకులు విపుల్ రావు,రాకేష్,రాజ్ గణేష్,బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఓం సింగ్,బీజేవైఎం నాయకులు సాయి ప్రవీణ్ తో పాటు పలువురు బీజేపీ,బీజేవైఎం నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం నగరంలో గల 22 డివిజన్ నందు ఏర్పాటు చేసిన ఎస్. ఐ. ఆర్. హెల్ప్ డెస్క్ ను సందర్శించిన బీజేపీ జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి



**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** కేంద్ర ఎలక్షన్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఓటరు గణాంక ప్రక్రియ లో భాగంగా తెలంగాణా నందు జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం జరుగుతున్న వేల భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల సహా ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా పర్యటన లో భాగంగా స్థానిక ఖమ్మం 1వ పట్టణ కేంద్రంగా 22 డివిజన్ బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ బండ్ల మాధురిరిగాన్ ప్రతాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సందర్శించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కలిపించినందున ఓటర్లు అందరూ 2002 ఓటరు లిస్ట్ ఆధారంగా వారి వివరాలను తప్పులు లేకుండా చూసుకోవాలని అలాగే అనవసరమైన ఓట్లు అనగా చనిపోయిన, డబల్ ఓట్లను పూర్తిగా సరిచేయటంలో బి. ఎల్. ఓ పాత్ర కీలకమైనదని స్థానిక బి ఎల్. ఓ ను అభినందించారు. సరైన ఓటర్లను గుర్తించి వారికీ ఉన్నా సందేహాలను నివృత్తి చేయటంలో బీజేపీ బి. ఎల్. ఏ 2 లు సహకారం ఉండాలని దిశా నిర్దేశం చేయటం జరిగింది. రాబోయే రోజుల్లో యువత ఓటు కీలకమైనదని వారు కూడా కొత్త ఓటును సరైన పత్రాలు సమర్పించిన ఓటు హక్కును పొందాలని దేశ భవిష్యత్తుకు యువతే కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు గడీల నరేష్, ఖమ్మం ఎస్ ఐ.ఆర్ కన్వీనర్ శ్యామ్ రాథోడ్, బి ఎల్. ఏ 1 గా ఉన్న జిల్లా ఉపాధ్యక్షులు వీరవెల్లి రాజేష్ గుప్తా, పాలేరు కంటెస్టెడ్ అభ్యర్థి నున్నా రవి,రాష్ట్ర నాయకులు రుద్ర ప్రదీప్, మండల ప్రభారీ రవి రాథోడ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు మంద సరస్వతి,పట్టణ జిల్లా నాయకులు మేడ సంపత్, బాజోజు కుమార్, యెడవెల్లి సందీప్, వెంకట్, స్వర్ణ, ప్రధాన కార్యదర్శి పాలేపు రాము, కడుదుల, నాగవెల్లి రామచంద్రం, జగదీష్, మరిమెల రామకృష్ణ, బిబూల్ఏ 2 సిరిగిరి శివ, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## ఆగస్టు 4 న ఇందల్వాయి మండలకేంద్రం లో ఎమ్ ఆర్ పి ఎస్ మరియు ఎమ్ ఎస్ పి నియోజకవర్గ సదస్సు విజయవంతం చేయండి

- **నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో నూతన గ్రామ,మండల కమిటీల నిర్మాణం చేపడతాం**



**నిజామాబాద్ రూరల్ ధర్పల్లి, జులై 28, నేటి శుభోదయ :** నిజామాబాద్ రూరల్ పరిధిలోని ధర్పల్లి మండల కేంద్రంలో ఎమ్ ఆర్ పి ఎస్ జిల్లా నాయకులు నక్క రాజేందర్ మాదిగ గారి అధ్యక్షతన విలేకరుల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి నియోజకవర్గ పర్యవేక్షకులు గంధమల నాగభూషణం మాదిగ, చేపూరి శ్యామ్ మాదిగ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మాదిగల ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణతో పాటు ఈ సమాజంలో అన్ని వర్గాల పక్షాన పోరాటం చేసి అనేక ఫలితాలను సాధించిన ఘనత ఎమ్మార్పీఎస్ కే దక్కుతుందని వారు పేర్కొన్నారు.ఎమ్ ఆర్ పి ఎస్ (MRPS) వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో అన్ని గ్రామ, మండల కమిటీల సంస్థ గత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణ అమలు చేయడంలో భాగంగా ఆగస్టు 4వ తేదీన ఇందల్వాయి మండలం తీర్మాన పల్లి గ్రామంలోని గౌడ సంఘంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి మాసాయిపేట యాదగిరి మాదిగ పాల్గొంటారని తెలియజేశారు.ప్రస్తుత పరిస్థితుల్లో సమాజంలో నెలకొన్న కుల వివక్ష, మత విద్వేషాలకు తావు లేకుండా సమాసమాజ స్థాపన కై నూతన నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. రానున్న రోజుల్లో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల పక్షాన పోరాటం చేయడానికి ఎమ్మార్పీఎస్ సిద్ధంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో MRPS డిచ్ పల్లి మండల నాయకులు డప్పు నర్సయ్య మాదిగ, MRPS ఇందల్వాయి సీనియర్ నాయకులు సంగెం కిష్టయ్య మాదిగ, సిరికొండ MRPS మండల అధ్యక్షులు మొట్టల దీపక్ మాదిగ, గుంటి నర్సయ్య మాదిగ,పస్కా లింగం మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాల విరాళం

### -దాతలకు గ్రంథాలయ చైర్మన్ అభినందన



**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల ప్రయోజనార్థం జేఈఈ మెయిన్స్, జేఈఈ అడ్వాన్స్డ్ ఐఐటీ, ఇతర ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షలకు సంబంధించిన విలువైన అధ్యయన పుస్తకాలను తుమ్మా గణేష్ సాయి జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ, ఖమ్మం చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ, ఐఐటీ ఢిల్లీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ (సి ఎస్ఈ) లో ప్రవేశం పొందిన తుమ్మా గణేష్ సాయి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసి) లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్గా విధులు నిర్వహిస్తున్న తుమ్మా ధరణి కుమార్ గారి కుమారుడు అని పేర్కొంటూ, తన విజయానికి ఉపయోగపడిన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించడం అభినందనీయమని తెలిపారు.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాల సేకరణను నిరంతరం విస్తరిస్తున్నామని, జేఈఈ, ఐఐటీ, ఎన్ఐటీ, ఐఐఐటీ తదితర ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని చైర్మన్ పేర్కొన్నారు. ఉన్నత విద్యలో విజయాలు సాధించిన విద్యార్థులు తమకు ఉపయోగపడిన పుస్తకాలను గ్రంథాలయాలకు విరాళంగా అందించి, భావితర విద్యార్థులకు ప్రేరణగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ (కేఎంసి) డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ తుమ్మా ధరణి కుమార్ స్వయంగా పాల్గొని, తన కుమారుడు తుమ్మా గణేష్ సాయితో కలిసి అధ్యయన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్కు అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా, తుమ్మా గణేష్ సాయిని అభినందించి, ఆయన ఉన్నత విద్యలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అలాగే తుమ్మా ధరణి కుమార్ను అభినందిస్తూ, సమాజానికి ఉపయోగపడే విధంగా విలువైన అధ్యయన పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయానికి విరాళంగా అందించిన వారి కుటుంబ సేవా భావాన్ని కొనియాడారు.

## సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ప్రతి బీజేపీ కార్యకర్త బాధ్యత

### - తాండ్ర వినోద్ రావు



**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం పార్లమెంట్ మాజీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు పాలేరు అసెంబ్లీ పరిధిలోని ఎదులాపురం మున్సిపాలిటీలో 24 గంటల మండల ప్రవాస్ అభియాన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వివిధ గ్రామాలు, వార్డులు, బూత్లను సందర్శించి బిఎల్ఏ -1, బిఎల్ఏ -2లు, బిఎల్ఓ లు, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలతో సమావేశమై సర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ప్రతి అర్హుడైన ఓటరు ఓటరు జాబితాలో ఉండేలా క్షేత్రస్థాయిలో చిత్తశుద్ధితో పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.వార్డు నెం. 28, బూత్ నెం. 128లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని బూత్ స్థాయి కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు. అనంతరం ముత్తగూడెం, బారుగూడెం, గుదిమల్ల తదితర ప్రాంతాల్లో పర్యటించి సర్ ప్రక్రియను పరిశీలించారు. 99 శాతం వరకు సర్ పనులు పూర్తి చేసిన పలు బూత్ల బిఎల్ఓ లను ప్రత్యేకంగా అభినందించారు. క్షేత్రస్థాయిలో విశేషంగా పనిచేస్తున్న బిఎల్ఏ -1, బిఎల్ఏ -2లు, కార్యకర్తలను సన్మానించి వారి సేవలను ప్రశంసించారు.పర్యటనలో భాగంగా కార్యకర్తల ఇళ్లలో సహపంక్తి భోజనం చేయడంతో పాటు రాత్రి బస చేసి వారి కుటుంబ సభ్యులతో మమేకమయ్యారు. బిఎల్ఓ లు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకొని, పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా తాండ్ర వినోద్ రావు మాట్లాడుతూ, సర్ అనేది రాజకీయ కార్యక్రమం కాదు. ఇది భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రజాస్వామ్య ప్రక్రియ. అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవాభావంతో పనిచేయాలని బీజేపీ కార్యకర్తలకు పిలుపునిస్తున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్ జిల్లా కన్వీనర్ శ్యామ్ రాథోడ్, మండల అధ్యక్షులు సత్తి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు నకిరేకంటి వీరభద్రం, ఎస్ సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటమర్తి సుదర్శన్, షాబాది మమత, సురేష్ నాయక్, బాపునుకా రామయ్య, భానియ నాయక్, పృథ్వీ, ప్రమీల, వీరబాబు, చెరుకుపల్లి వెంకటేష్, చారి, మధు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ టీఆర్ఎస్ ఇంచార్జిగా సీమల రమేష్ కురుమ... కవితక్కకు కృతజ్ఞతల వెల్లువ



**కేశంపేట, జూలై 28, నేటి శుభోదయ :** టీఆర్ఎస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జి గా తనను ప్రకటించిన సందర్భంగా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితకి సీమల రమేష్ కురుమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, యువత భవిష్యత్తుకు అండగా నిలిచే విధంగా కల్వకుంట్ల కవిత తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని పేర్కొన్నారు.యువతకు మెరుగైన అవకాశాలు కల్పించడం, విద్యా, వైద్య రంగాల్లో పేదలకు ఉచిత సేవలు అందించాలనే సంకల్పంతో టిఆర్ఎస్ (తెలంగాణ రక్షణ సేన) వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ముందుకు సాగడం ఎంతో సంతోషంగా ఉందని సీమల రమేష్ కురుమ తెలిపారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కవిత నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో రంగన్న గౌడ్, ప్రవీణ, అర్చన, లక్ష్మి , వెంకటేష్, విజయ్ కుమార్, సతీష్, నాగేంద్ర, అజయ్, సాయి, హర్ష, కార్తీక్, మంజునాథ్ తదితరులు పాల్గొని కల్వకుంట్ల కవిత కి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

## నేరాల ఛేదనలో మరింత కీలకమైన భాద్యతలు నిర్వర్తించాలి : పోలీస్ కమిషనర్




**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** నేరాల గుర్తింపు విషయంలో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ మరింత సమర్ధవంతంగా పని చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. మంగళవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ నేరాలు, దొంగతనాలు, దోపిడీలు తదితరాలను గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సీసీఎస్ పోలీసుల పనితీరును స్వయంగా పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నేరాల ఛేదనలో కీలకంగా వ్యవహరించే సీసీఎస్‌ను పటిష్ఠ పరిచేందుకు అవసరమైన చర్యలు చేపడతామన్నారు. అంతేకాక ప్రాపర్టీ రికవరీపై సీసీఎస్ పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో ఉన్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దర్యాప్తు వేగవంతం చేయడానికి క్రైమ్ బృందాల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## కూతురు జ్ఞాపకార్థంగా విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

### - ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి



**ఇబ్రహీంపట్నం, జూలై 28, నేటి శుభోదయ :** మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకుడు బజారు భిక్షపతి కుమార్తె బజారు దీక్షిత ఇటీవల ఇంటిముందు ఆడుకుంటూ ఉండగా గేటు కూలి అకాల మరణం చెందిన సందర్భంగా ఆమె జ్ఞాపకార్థంగా నోటి పుస్తకాలపై ఆమె చిత్రాన్ని ముద్రించి ఎలిమినేడు జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ ప్రైమరీ స్కూల్ అప్పర్ ప్రైమరీ స్కూల్లో మంగళవారం రోజున ఉచితంగా పంపిణీ చేశారు ఈ కార్యక్రమం దీక్షిత మృతిని సజీవంగా ఉంచేందుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల మధ్య ఆమె ఉనికిని నిలిపేందుకు నిర్వహించినట్లు బిక్షపతి తెలిపారు ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు మా కూతురు జ్ఞాపకార్థంగా నోటు పుస్తకాలు మీకు ఇవ్వడం జరిగింది గ్రామానికి మీ యొక్క తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు ఊరికి మంచి పేరు తీసుకురావాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మంచాల మండల అధ్యక్షుడు చిందం రఘుపతి ఉపాధ్యాయులు బాలశౌరి రాజేందర్ శ్రీనివాస్ శ్రీలత బాలమణి రమణ మేడం వరలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఇబ్రహీంపట్నం, జూలై 28, నేటి శుభోదయ :** యాచారం మండలంలోని మంగళ వారం ప్రాథమిక పాఠశాల తమ్మలోనిగూడ గ్రామ,పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం-1989,5వ తరగతి"జ్ఞాపకాల తీపి గురుతులు.చిన్ననాటి అమూల్య మైన స్మృతులు"సుదీర్ఘమైన 36 సంవత్సరాల విరామం తర్వాత, మన ప్రాథమిక విద్యను అందించిన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల,తమ్మలోనిగూడ ప్రాంగణంలో చిన్ననాటి మిత్రులమందరం మళ్లీ ఒకే చోట కలవడం ఎంతో భావోద్వేగాన్ని, ఆనందాన్ని ఇచ్చింది.ఈ మధురమైన వేడుకలో భాగంగా మనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగాసన్మానించుకోవడం జరిగింది.పాఠ శాల పిల్లలకు పండ్ల పంపిణీ నిర్వహించాము.మీ స్నేహం,గురుభక్తి మరిన్ని తరాలకు స్ఫూర్తిగా నిలవాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో గురువులు పూర్వ విద్యార్థులు కలకొండ జంగయ్య , కే వెంకటరెడ్డి, డి వెంకటరమణ, జహంగీర్ , దాసు, అంజమ్మ, టి సరూప, డి కొండల్ రెడ్డి, టి నరసింహ, హరి, ఎస్ యాదయ్య, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## TWJF కూకట్పల్లి అధ్యక్షుడు ఎర్ర యాకన్నకి, ప్రధాన కార్యదర్శి అంజిబాబుకి ఘనంగా సన్మానం

- **శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపిన గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్**



**కూకట్పల్లి, జూలై 28, నేటి శుభోదయ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కూకట్పల్లి నియోజక వర్గం అధ్యక్షులుగా ఎన్నికైన ఎర్ర యాకన్నకి, అలాగే ప్రధాన కార్యదర్శిగా (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబుకి గుమ్మడి రాజలింగం ఫౌండేషన్, శ్రేష్ట ఐ క్లినిక్ అధినేత డాక్టర్ గుమ్మడి కిరణ్ ఆధ్వర్యంలో శుభాకాం క్షలు, అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా డాక్టర్ గుమ్మడి కిరణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణతో పాటు సమాజానికి సేవ చేసే దిశగా ఎర్ర యాకన్న సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాలని ఆకాంక్షించారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టుల సంక్షేమం కోసం ఆయన మరింత కృషి చేయాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఆయన జర్నలిజం రంగంలో చేస్తున్న సేవలను అందరూ ప్రశంసించారు. సమాజంలో జరుగుతున్న అంశాలను ప్రజలకు నిజాయితీగా చేరవేస్తున్న జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ కోశాధికారి సీనియర్ జర్నలిస్ట్ పుట్టి నగేష్, అనిల్ కిషోర్,శివ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ కార్యాలయం తరలింపును వెంటనే రద్దు చేయాలి

- **వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని, జూలై 28, నేటి శుభోదయ** మంథనిలో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని సూరయ్యపల్లి గ్రామంలోని రైతు వేదికకు తరలించడాన్ని వ్యతిరేకిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారికి (ఆర్డీఓ) వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ, మండల కేంద్రంలోని కార్యాలయాన్ని పక్క గ్రామానికి తరలించడం వల్ల మండలంలోని 35 గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. వ్యవసాయ పనుల కోసం రైతులు అదనంగా మూడు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మంథనిలోనే ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలు అద్దె భవనాల్లో కొన సాగుతున్నప్పటికీ, వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని మాత్రమే తరలించడం సరి కాదని ఆయన విమర్శించారు. రైతుల సంక్షేమం, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుని కార్యాలయాన్ని తిరిగి మంథనిలోనే కొనసాగిం చేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఏల్పుల సురేష్, జిల్లా ఉపాధ్యక్షుడు బావు రవి, నాయకులు మంథని కిష్టస్వామి, ఉప్పు రమేష్, ఇరుగురాల ప్రసాద్ పాల్గొన్నారు.

## పిఎంఈజిపి రుణాలు, ప్రీ-ప్రైమరీ పోస్టుల నియామకాల్లో భారీ అక్రమాలు

### -విజిలెన్స్ విచారణకు బిఆర్ఎస్ నేతల డిమాండ్



**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం (పిఎంఈజిపి) కింద మంజూరు చేసే రుణాలు, తథాస్తుగా పాఠశాల విద్యారంగంలో ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా పోస్టుల నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని భారత రాష్ట్ర సమితి ( బిఆర్ఎస్ ) పార్టీ తీవ్రంగా ఆరోపించింది. జిల్లాలో తలెత్తిన ఈ అక్రమాలపై తక్షణమే విజిలెన్స్ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పిఎం ఈజిపి రుణాల్లో బినామీల హవా, నిరుద్యోగులకు దక్కని ఫలాలు, స్వయం ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎంఈ జిపి పథకాన్ని జిల్లాలోని కొందరు దళారులు, రాజకీయ నాయకులు, బ్యాంక్ అధికారులు కలసి పక్కదారి పట్టించారు. సత్తుపల్లి నియోజకవ ర్గంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో దాదాపు 90 శాతానికి పైగా ఎలాంటి యూనిట్లు (పరిశ్రమలు) స్థాపించకుండానే రూ. 10 కోట్లకు పైగా రుణ సబ్సిడీలను బినామీల పేరిట బదిలీ చేసుకున్నారు.క్షేత్రస్థాయి పరిశీలన, జియో ట్యాగింగ్ నిబంధనలను బొందపెట్టి దళారులతో కుమ్మక్కైన జిల్లా సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంక్ (డిసిసిబి) అధికారులు పెద్ద ఎత్తున ఈ రుణాలు మంజూరు చేశారు.నిజమైన అర్హత కలిగిన ఎస్ సి, ఎస్ టి, బిసి, మహిళా అభ్యర్థులకు బ్యాంకు లోన్లు ఇవ్వకుండా వేధిస్తుంటే, పైరవీకారులకు మాత్రం సబ్సిడీలు క్షణాల్లో విడుదలవుతు న్నాయి.ఈ కుంభకోణంపై జిల్లా కలెక్టర్ వెంటనే విజిలెన్స్ విచారణ కమిటీని నియమించాలని, అక్రమాలకు పాల్పడిన సత్తుపల్లి బ్రాంచ్ మేనేజర్ సహా బాధ్యులైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. --- ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయా నియామకాల్లో మెరిట్‌కు తిలోదకాలు విద్యాశాఖ నిబంధనల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ప్రీ-ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ల పోస్టులను ఎలాంటి ఇంటర్వ్యూలు లేకుండా విద్యా అర్హతల (మెరిట్) ఆధారంగా మాత్రమే భర్తీ చేయాల్సి ఉంది. కానీ ఖమ్మం జిల్లాలో విద్యాశాఖ (డిఈఓ) నిబంధనలకు విరుద్ధంగా 30 మార్కులు ఇంటర్వ్యూలకు, ఆయా పోస్టులకు 50 మార్కులు ఇంటర్వ్యూలకు కేటాయిస్తూ కొత్త మార్గదర్శకాలు రూపొందించారు.బిఈడి, డిఈడి వంటి ఉన్నత విద్యార్హతలు ఉన్న మెరిట్ అభ్యర్థులను పక్కనపెట్టి, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యేల ఒత్తిళ్లకు తలొగ్గి అక్రమ నియామకాలకు పాల్పడ్డారు. జిల్లా వ్యాప్తంగా భర్తీ చేసిన 114 పోస్టుల అభ్యర్థుల మెరిట్ జాబితా, ఇంటర్వ్యూలలో వేసిన మార్కుల వివరాలను పారదర్శకంగా జిల్లా నోటీస్ బోర్డులో, మండల పరిధిలో మరియు పబ్లిక్ డొమైన్‌లో బహిర్గతం చేయాలి. జిల్లా వ్యాప్తంగా మంజూరైన రుణాలపై, ఆయా యూనిట్ల ఉనికిపై నిష్పాక్షిక విచారణ జరిపి అర్హులకు న్యాయం చేయాలని, దరఖాస్తు చేసుకున్న 1400 మందికి పైగా నిరుద్యోగుల వివరాలు, వారి విద్యార్హతలు, వేసిన ఇంటర్వ్యూ మార్కులను వెంటనే బహిరంగపరచాలని, ఈ అక్రమాల్లో భాగస్వాములైన ఇండస్ట్రియల్, ఖాదీ, బ్యాంకింగ్ మరియు విద్యాశాఖ అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, బాధితులైన నిరుద్యోగ యువతకు మరియు అర్హులైన అభ్యర్థులకు బిఆర్ఎస్ పార్టీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని, అవసరమైతే జిల్లా కలెక్టర్‌ను కలిసి బాధితుల ఆధారాలతో నిలదీస్తామని హెచ్చరించారు".ఈ మీడియా సమావేశంలో సీనియర్ నాయకులు, ఉద్యమకారులు ఉప్పల వెంకటర మణ, మాజీ మండల, నగర పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, పగడాల నాగరాజు, నాయకులు బిచ్చాల తిరుమల రావు, పగడాల నరేందర్, లింగ నబోయిన సతీష్, యలమద్ది రవి, బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను సందర్శించి డిజిటల్ పోలీసింగ్ వ్యవస్థలపై సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

- **సైబర్ నేరాల నియంత్రణ, బాధితులకు సత్వర న్యాయ పరిష్కారానికి కృషి చేయాలి**





**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐటీ కోర్, సైబర్ సెల్ విభాగాలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సందర్శించి డిజిటల్ పోలీసింగ్‌కు సంబంధించిన కీలక వ్యవస్థల పనితీరు, పురోగతిపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సీసీ టీఎన్ఎస్, ఈ-సాక్ష్య, సీఈఐఆర్ పోర్టల్, నాట్‌గ్రిడ్ వ్యవస్థలను నిర్వహి స్తున్న సిబ్బందితో విడివిడిగా సమావేశమై ఆయా విభాగాల పనితీరు, పెండింగ్ అంశాలు, సాంకేతిక సమస్యలు, డేటా నమోదు, సేవల అమలుపై సమీక్షించారు. కేసుల వివరాలు, దర్యాప్తు పురోగతి, కేసుల సమాచారాన్ని సకాలంలో నమోదు చేయాలని సూచించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న, చోరీకి గురైన మొబైల్ ఫోన్ల గుర్తింపు, బ్లాక్ చేయడం, రికవరీ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. నాట్‌గ్రిడ్/గాండీవా వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ సమాచార విశ్లేషణ ద్వారా నేరాల నియంత్రణ, దర్యాప్తులో మెరుగైన ఫలితాలు సాధించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాలపై వచ్చిన ఫిర్యాదులపై తక్షణ స్పందన, బాధితుల డబ్బు రికవరీ, పెండింగ్ కేసుల వేగవంతమైన దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.జిఆర్ఎం, ఎంఆర్ఎం, సమన్వయ, సహయోగ్ పోర్టళ్లను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రజలకు డిజిటల్ అరెస్ట్, సైబర్ మోసాలపై విస్తృత అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని, దర్యాప్తు నాణ్యతను మెరుగుపరిచేం దుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.అవసరమైన కేసుల్లో బీఎన్ఎస్ సెక్షన్-111 అమలు చేయాలని, అధికారులు, సిబ్బంది నిరంతరం సాంకేతిక శిక్షణ పొందుతూ సైబర్ నేరాల నియంత్రణలో సమ ర్థవంతంగా పనిచేయాలని సూచించారు.అన్ని విభాగాల సిబ్బంది డేటా భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అధికారిక సమాచా రాన్ని గోప్యంగా భద్రపరుస్తూ సైబర్ భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమ ర్థవంతంగా వినియోగించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, సైబర్ సెల్ సీఐ జితేందర్, ఐటి కోర్ ఎస్సై గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా ప్రజల్లో కామెర్లపై అవగాహన పెంపొందించాలి

- **జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు**




**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య అండ్ ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డి ఎం హెచ్ ఓ మాట్లాడుతూ హెపటైటిస్ అనేది కాలేయాన్ని ప్రభావితం చేసే వైరల్ వ్యాధి అని, హెపటైటిస్-ఎ, బి, సి, డి, రకాల వైరస్‌ల వల్ల ఈ వ్యాధి సోకుతుందని, ముఖ్యంగా హెపటైటిస్-బి వ్యాధిని టీకా ద్వారా పూర్తిగా నివారించే అవకాశం ఉందని, ప్రతి శిశువుకు పుట్టిన వెంటనే హెపటైటిస్-బి జనన మోతాదు టీకా, అనంతరం జాతీయ టీకాల కార్యక్రమం ప్రకారం అన్ని మోతాదులు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.అదేవి ధంగా పరీక్షించిన సురక్షిత రక్తాన్ని మాత్రమే వినియోగించడం, ఒకసారి మాత్రమే ఉపయోగించే సూదులు, సిరంజిలను ఉపయో గించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, పరిశుభ్రమైన ఆహారం, సురక్షిత తాగునీటిని వినియోగించడం ద్వారా హెపటైటిస్ వ్యాధిని నివారించవచ్చని తెలిపారు. హెపటైటిస్ లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించి పరీక్షలు చేయించుకుని, సకాలంలో చికిత్స పొందితే కాలేయం దెబ్బతినకుండా కాపాడుకోవచ్చని ప్రజలకు సూచించారు. హెపటైటిస్‌పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని, అపోహలను వీడి సరైన జాగ్రత్తలు తీసుకోవా లని పిలుపునిచ్చారు.అనంతరం డా. డి. రామారావు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ప్రాంగణంలోని మహిళా బహుళ ప్రయోజన ఆరోగ్య కార్యకర్తల శిక్షణ(ఏ ఎన్ ఎం ట్రైనింగ్ స్కూల్) పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. అలాగే కేంద్ర ఔషధ నిల్వ కేంద్రం మరియు సార్వత్రిక రోగనిరోధక టీకాల విభాగాన్ని తనిఖీ చేసి, మరమ్మతు పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సమగ్ర వ్యాధుల పర్యవేక్షణ కార్యక్రమ అధికారి డా. మోతియా, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి వైద్య సూపరింటెండెంట్ డా. నరేందర్, డిప్యూటీ మెడికల్ సూపరింటెం డెంట్ డా. కిరణ్, నోడల్ అధికారి డా. సమతారాణి, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డా. నాగేంద్ర ప్రసాద్, జిల్లా వ్యాక్సిన్, లాజిస్టిక్స్ మేనేజర్ శ్రీ రమణ, జిల్లా కార్యక్రమ అధికారి దుర్గ, డా. ఎల్. రాంబాబు, నర్సింగ్ అధికారులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా హరితహారం కార్యక్రమం

**బోనకల్, జూలై 28, నేటి శుభోదయ :** ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు కలిసి మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటిచెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెట్లు మనకు ప్రాణ వాయువు, నీడ, వర్షాలు, స్వచ్ఛమైన గాలి, పర్యావరణ సమతుల్యతను అందిస్తాయని పేర్కొన్నారు. "ఒక మనిషి – ఒక మొక్క" అనే భావనను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. నేటి కాలంలో పెరుగుతున్న కాలుష్యం, అడవుల నరికివేత, వాతావరణ మార్పుల వంటి సమస్యలకు చెట్ల పెంపకమే ప్రధాన పరిష్కారమని తెలిపారు. మనం నాటే ప్రతి మొక్క భావితరాలకు అమూల్యమైన సంపద అని, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవా భావంతో సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అలాగే నాటిన ప్రతి మొక్కను పెద్ద చెట్టుగా ఎదిగే వరకు సంరక్షించాలని కోరారు.రాజనీతి శాస్త్ర అధ్యాపకులు జోనతాన్ బాబు మాట్లాడుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఎన్ఎస్ఎస్ యూనిట్‌ను అభినందించారు. కళాశాల లైబ్రేరియన్ మోహన్ ఆధ్వర్యంలో వాలంటీర్లు "చెట్లు నాటుదాం – ప్రకృతిని కాపాడుదాం", "పచ్చని చెట్లు – ప్రగతికి మెట్లు" వంటి నినాదాలతో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. హరిత హారం లక్ష్యాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి తిరుపతి రావు,








అధ్యాపకులు రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, శాంతిప్రియ, యశోద, యూడీసీ మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణతో పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## డబ్బులు తీసుకొస్తానని వెళ్లిన మహిళ అదృశ్యం



**నేరేడ్మెట్, జూలై 28, నేటి శుభోదయ :** గతంలో పనిచేసిన దుకాణానికి రావాల్సిన డబ్బులు తీసుకొస్తానని ఇంటి నుంచి వెళ్లిన ఓ మహిళ అదృశ్యమైన ఘటన నేరేడ్మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..మధురానగర్‌కు చెందిన పార్శిపోగు ప్రేమలత (26) గతంలో ఏఎస్‌రావునగర్‌లోని ఓ ప్రైవేటు దుకాణంలో పనిచేసి, నెల రోజుల క్రితం ఉద్యోగం మానేసింది. సోమవారం ఉదయం గతంలో పనిచేసిన దుకాణం వద్ద తనకు రావాల్సిన నగదు తీసుకొస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి ఇంటి నుంచి వెళ్లింది. అయితే రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు, పరిచయస్తుల వద్ద గాలించినా ఆచూకీ లభించలేదు.దీంతో ఆమె భర్త పార్శిపోగు సుధాకర్ ఫిర్యాదు మేరకు నేరేడ్మెట్ పోలీసులు మంగళవారం అదృశ్యం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ విషయమై ఎస్ఐ మాట్లాడుతూ, మహిళ ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టామని, ఆమెను గుర్తించేందుకు అందుబాటులో ఉన్న అన్ని కోణాల్లో విచారణ కొనసాగుతోందని తెలిపారు. మహిళ ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్‌స్టేషన్‌కు లేదా నేరేడ్మెట్ పోలీసులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ సాధనలో జైపాల్ రెడ్డి గారి సేవలు చిరస్మరణీయం

### - బండి రమేష్ గారు

**కూకట్పల్లి, జూలై 28, నేటి శుభోదయ :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విశేషంగా కృషి చేసిన మాజీ కేంద్ర మంత్రి శ్రీ జైపాల్ రెడ్డి గారి 8వ వర్ధంతి సందర్భంగా కూకట్‌పల్లి ఏ బ్లాక్ అధ్యక్షుడు నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బాలానగర్ వెంకటేశ్వర్ నగర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ బండి రమేష్ గారు ముఖ్య అతిథిగా హాజరై జైపాల్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ, జైపాల్ రెడ్డి గారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్లమెంట్‌లో తనదైన శైలిలో బలంగా గళం విప్పారని అన్నారు. అపారమైన రాజకీయ అనుభవం, విశ్లేషణా సామర్థ్యంతో దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన నిజమైన ప్రజానాయకుడని కొనియాడారు. రాజకీయ చతురుడిగా, ట్రబుల్ షూటర్‌గా పేరొందిన జైపాల్ రెడ్డి గారు ఎలాంటి క్లిష్ట సమస్య వచ్చినా చాకచక్యంగా పరిష్కార మార్గాన్ని చూపే నాయకుడని పేర్కొన్నారు.తెలంగాణ ఆకాంక్షను జాతీయ స్థాయిలో బలంగా వినిపించడంలో, రాష్ట్ర ఏర్పాటుకు అనుకూల వాతావరణం కల్పించడంలో జైపాల్ రెడ్డి గారి పాత్ర ఎంతో కీలకమైందని బండి రమేష్ గారు గుర్తు చేశారు. ఆయన ప్రజాసేవ, రాజకీయ విలువలు, నిబద్ధత నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో పుష్ప రెడ్డి,






తూము సంతోష్, పులి శివగౌడ్, చంద్ర, నాగార్జున, క్రాంతి, నర్సింగ్, రాము, రమణ, జ్యోతి, శ్రీనివాస్, పార్వతి, ముస్తఫా తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని జైపాల్ రెడ్డి గారికి ఘనంగా నివాళులర్పించారు.

## ఘనం గాహెపటైటిస్ దినోత్సవం

**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** మంగళవారం నాడు ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా సందర్భంగా ఎస్.ఆర్. బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల లో సూక్ష్మజీవ శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో హెపటైటిస్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెపటైటిస్ కారకాలైన సూక్ష్మ జీవులు వాటి స్వరూప స్వభావాల గురించి అవగాహన చైతన్యాన్ని కల్పించారు. ప్రస్తుత వెగవంతమైన జీవన విధానంలో కలుషితమైన నీరు, ఆహారం తదితర కారణాల వల్ల వ్యాపించే విధానాలను విద్యార్థులు సోదాహరణంగా వివరించారు.కార్యక్రమంలో సూక్ష్మజీవ శాస్త్ర విభాగాధిపతీ శ్రీమతి జె. అనిత కుమారి , వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా.శ్రీనివాస్,ఐ.క్యూఏసి కోఆర్డినేటర్ డా.సునంద వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.









## ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీకి జూలై 30న వాక్-ఇన్ ఇంటర్వ్యూ

### : ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్

**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలో ఔట్సోర్సింగ్ విధానంలో ఫార్మసిస్ట్ పోస్టుల భర్తీ కోసం జూలై 30న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలోని మెడికల్ సూపరింటెండెంట్ ఛాంబర్ లో వాక్–ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.డిప్లొమా ఇన్ ఫార్మసీ (డి.ఫార్మసీ) లేదా బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ (బి.ఫార్మసీ) అర్హత కలిగిన ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన విద్యార్హతల సర్టిఫికెట్లతో నిర్ణీత సమయంలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ సందర్భంగా విశిష్ట సేవలకు జ్ఞాపికల ప్రదానం




**షాబాద్, జులై 28, నేటి శుభోదయ :** జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పెద్దపులి నగరం రైతు వేదికలో నిర్వహించిన 'రైతు నేస్తం' కార్యక్రమం 100వ ఎపిసోడ్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా షాబాద్ మండల ఎఫ్‌పీఓ సీఈఓ చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శివతేజ గౌడ్‌లకు వారి విశిష్ట సేవలను గుర్తిస్తూ జిల్లా వ్యవసాయ అధికారి సుజాత జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన శాఖ అధికారి సురేష్ హాజరై మాట్లాడారు. రైతుల అభ్యున్నతికి 'రైతు నేస్తం' కార్యక్రమం విశేషంగా దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వ్యవసాయ పద్ధతులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.జిల్లా వ్యవసాయ అధికారి సుజాత మాట్లాడుతూ,వంద ఎపిసోడ్‌ల విజయవంతమైన ప్రయాణంలో భాగస్వాములైన అధికారులు, సిబ్బంది, రైతుల సహకారం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా సత్కారం అందుకున్న చంద్రశేఖర్ రెడ్డి, శివతేజ గౌడ్‌లు ఈ గుర్తింపుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా రైతుల సంక్షేమం కోసం మరింత నిబద్ధతతో పనిచేస్తామని పేర్కొన్నారు.కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన షాబాద్ మండల వ్యవసాయ అధికారి దండెం విజయ్ చంద్రకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసింది.

## స్త్రీ నిధి రుణాల లావాదేవీలు పూర్తిగా డిజిటల్ పద్ధతిలోనే జరగాలి

### : స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. శ్రీజ

- **నూరు శాతం రుణ రికవరీ లక్ష్యంగా సెర్ప్, మెప్మా, స్త్రీ నిధి సిబ్బంది పనిచేయాలి**
- **స్త్రీ నిధి కమిటీ సమావేశాన్ని నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ ఆదాయాన్ని పెంచుకునేలా సకాలంలో రుణాలను అందిస్తూ, నూరు శాతం రికవరీ సాధించేలా స్త్రీ నిధి, సెర్ప్, మెప్మా సిబ్బంది పూర్తి సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన స్త్రీ నిధి కమిటీ సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో సిబ్బంది మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేకుండా పరస్పరం అందుబాటులో ఉంటూ మహిళా సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు. రుణాల పంపిణీ, రికవరీ ప్రక్రియలో వెనుకబడిన సిబ్బంది పనితీరును అదనపు కలెక్టర్ సమీక్షించారు. క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. వచ్చే నెల నాటికి రికవరీ శాతం ఖచ్చితంగా 60 శాతానికి చేరాలని, రాబోయే సమావేశంలో ప్రగతిని తానే స్వయంగా సమీక్షిస్తానని అన్నారు. మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే రికవరీ స్త్రీ నిధి రుణ రికవరీ ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా సాగడానికి మరియు నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా ఉండేందుకు రికవరీ మొత్తాన్ని పూర్తిగా 'మన స్త్రీ నిధి' యాప్ ద్వారానే సేకరించాలని ఆదేశించారు. యాప్‌పై ప్రతి



ఎస్.హెచ్.జి మహిళకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం పట్టణాలలో వార్డుల వారీగా, గ్రామాల్లో వీఓ ల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, మహిళల మొబైల్స్‌లో యాప్ డౌన్‌లోడ్ చేయించి, రికవరీ చేసే విధానాన్ని డెమో పద్ధతిలో వివరంగా వివరించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఓ శ్రీరామ్ మాట్లాడుతూ, గ్రామ సంఘాల్లో స్త్రీ నిధి రికవరీ నిధులను సొంతానికి వాడుకుంటూ దుర్వినియోగానికి పాల్పడిన వీఓఏ (విఓఏ) లపై చట్టపరమైన కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి రికార్డులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు.

ఈ సమీక్షా సమావేశంలో మెప్మా పీడీ, స్త్రీ నిధి రీజనల్ మేనేజర్ జి. రవీందర్ నాయక్, మెప్మా డీఎంసీ, ఏడీఎంసీ, టీఎంసీ, ఐదు టీఎల్ఎఫ్ మెప్మా సిబ్బంది, 20 మండలాల ఏపీఎంలు, స్త్రీ నిధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

## మున్నూరుకాపు సంఘ బోనాల మహోత్సవ కరపత్రికను పులిమామిడి రాజుకు అందించిన సంఘం సభ్యులు



**సంగారెడ్డి, జులై 28, నేటి శుభోదయ :**
సదాశివపేట, జూలై 28: సదాశివపేట పట్టణంలోని మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 31న మొదటి సారిగా నిర్వహించనున్న సామూహిక బోనాల మహోత్సవానికి సంబంధించిన ఆహ్వాన కరపత్రికను సంగారెడ్డి ఎమ్మెల్యే కంటెస్టెంట్ అభ్యర్థి పులిమామిడి రాజుకు సంఘం సభ్యులు అందజేసి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. దీనికి పులిమామామిడి రాజు స్పందించి, వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా సంఘం సభ్యులు మాట్లాడుతూ తేది 31-07-2026 శుక్రవారం ఉదయం 10:00 గంటలకు మున్నూరుకాపు సంఘ భవనము ఎన్కెపల్లి రోడ్డు నుండి సామూహిక బోనాల ఊరేగింపు వైభవంగా ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. దర్శన కార్యక్రమం అనంతరం సంఘ భవనంలో మహా ప్రసాదం, భోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ మహోత్సవంలో మున్నూరుకాపు కులబాంధవులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం సభ్యులు కోరారు. ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులుసిద్దాపురం సత్యనారాయణ, ఉపాధ్యక్షులు వెంకటేశం, గంట శివయ్య,అలుగోలు శ్రీనివాస్, సతీష్, శంకర్, చీలం సురేష్, ఖర్చర్ల నరేష్, చెప్యాల అనిల్, కాసాల శ్రీనివాస్, రాము, గంట శేఖర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- పర్యావరణ పరిరక్షణలో మన వంతు బాధ్యతను నెరవేర్చుదాంఅంటున్న స్మార్ట్ కిడ్జ్ పాఠశాల





**ఖమ్మం, జులై 28, నేటి శుభోదయ :**
స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో రూపొందించిన పర్యావరణ సహిత జ్యూట్ బ్యాగులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య తో కలిసి జ్యూట్ బ్యాగుల ఆవిష్కరణను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ ను దూరంగా ఉంచాలని , పర్యావరణ సహిత జూట్ బ్యాగులను ప్రతి ఒక్కరూ వినియోగించాలని కోరారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి అందరికీ పంపిణీ చేయడం అభినందనీయం అని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తమ పాఠశాల జ్యూట్ బ్యాగులను తయారు చేయించి అందరికీ పంపిణీ చేస్తున్నాము అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యతను విద్యార్థులు తెలుసుకుని ఆచరించాలనే సదుద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరంతో పాటు ఈసారి కూడా నిర్వహించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎన్యూమరేషన్ ఫోరం నింపి ఇవ్వని వాళ్లు అందరు సద్వినియోగం చేసుకోవలి

**: తాసిల్దార్ బి రాములు**



**రాజేంద్ర నగర్,జులై 28, నేటి శుభోదయ :**
తహశీల్దార్ రాజేంద్ర నగర్ కార్యాలయంలో లక్ష్మీగూడ,మైలార్ దేవులపల్లి,కాటెదాన్,గగన్ పహడ్,శాస్త్రిపురం,బుద్వేలు లకు సంబంధించిన అన్ని రాజకీయ పార్టీల నాయకులతో రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఎ.ఇ.ఆర్.ఓ,తహశీల్దార్ బొమ్మ రాములు సమావేశం ఏర్పాటుచేసి 86 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 107441 మంది ఓటర్లు ఉన్నట్లు రాజేంద్రనగర్ తహసిల్దార్ బి రాములు తెలిపారు.మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్యూమరేషన్ ఫోరలు ఎన్ని పంచారని సంబంధిత అధికారులను వివరణ కోరడం జరిగిందని సూచించారు.అంతేకాకుండా ఇప్పటి వరకు 53264 మందికి డిజిటైజేషన్ అయినట్లు ఇంకను 47714 మంది ఓటర్లు డిజిటైజేషన్ కావలసి ఉన్నట్లు,వాటి వివరాలు అన్ని రాజకీయ పార్టీల నాయకులకు అందజేయడం జరిగిందన్నారు.అర్హులైన ఓటర్లను ఎన్యూమరేషన్ ఫోరం పూర్తిచేసి వెంటనే బి.యల్.ఓలకు అందజేయాలని రాజకీయ పార్టీల నాయకులను కోరారు.ఈసమావేశంలో పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ గురించి చర్చించినట్లు సూచించారు.ఈ అవకాశాన్ని ఎన్యూమరేషన్ ఫోరం నింపి ఇవ్వని వాళ్లు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటలను సాగు చేపట్టాలి

**: వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

- రైతులకు నష్టం జరగకుండా ముందస్తు అవగాహన కార్యక్రమాలు
- వ్యవసాయ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించిన రైతులు పంటలనే సాగు చేయాలి
- 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ మంత్రి నిర్వహించిన కార్యక్రమంలో రఘునాథపాలెం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జులై 28, నేటి శుభోదయ :**
రైతులకు శాస్త్రీయ వ్యవసాయ విజ్ఞానాన్ని చేరవేయడంలో "రైతు నేస్తం" కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తోందని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో నిర్వహిస్తున్న 'రైతు నేస్తం' 100వ ఎపిసోడ్ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ రఘునాథపాలెం మండలంలోని రైతు వేదికలో పాల్గొని, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అందించిన శాస్త్రీయ వ్యవసాయ సూచనలను వీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను రైతులు సాగు చేయాలని అన్నారు. రైతులకు ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు.పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తూ ఉద్యాన పంటలు, ఆయిల్ పామ్ సాగును మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు మంచి ఆదాయం పొందుతున్నారని, ఆయిల్ పామ్ తోటల్లో జాజి, మిరియాలు, కోకో వంటి అంతర పంటలను సాగు చేసి అదనపు ఆదాయం పొందవచ్చని వివరించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నీటి యాజమాన్యం, సమగ్ర పంట సంరక్షణ పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. భూగర్భ జలాల స్థితిని ప్రతిరోజూ రైతులకు తెలియజేసి, ఆ సమాచారాన్ని వ్యవసాయ ప్రణాళికలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఆనతరం రైతు వేదిక లో ఏర్పాటు చేసిన విత్తన మేళా ను కలెక్టర్ దివాకర టిఎస్ పరిశీలించారు. అక్కడ రైతులకు ప్రస్తుత పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఎల్ నినో ప్రభావం వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు సంప్రదాయ పద్ధతులకు మాత్రమే పరిమితం కాకుండా శాస్త్రీయ విధానాలను అనుసరించాలని సూచించారు. రైతులకు నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో సమావేశాలు నిర్వహించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రైతులు వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకు స్వల్పకాలిక, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.రైతులు ఆరుతడి పంటలతో పాటు ఉద్యాన పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఇటీవల కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసినప్పటికీ మొత్తం వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అవసరమన్నారు. వర్షాలు కురుస్తున్నాయని భావించి నీటిని పూర్తిగా సాగుకు విడుదల చేస్తే, తరువాతి దశలో వర్షాలు తగ్గిన పరిస్థితిలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం ఈ ఏడాది సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని, ఇప్పటికే జిల్లాలో వర్షపాతం గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు. గత అనుభవాల కంటే భిన్నమైన పరిస్థితులు నెలకొన్నందున రైతులు ఆలోచించి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో నీటి నిల్వలను తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని దశలవారీగా వినియోగిస్తూ ఉన్నామని, ఇరిగేషన్ శాఖతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ రైతులకు సాధ్యమైనంత మేర సహకారం అందిస్తామని తెలిపారు. వాతావరణ శాఖ అంచనాలు, నీటి లభ్యత, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలను అనుసరించి పంటల సాగు చేపడితే రైతులు తక్కువ పెట్టుబడితో మెరుగైన దిగుబడులు, అధిక ఆదాయం పొందవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- రూ. 12వేల హామీని నెరవేర్చాలి
- ఆర్టీఏ కార్యాలయం ఎదుట ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా




**ఖమ్మం, జులై 28, నేటి శుభోదయ :**
ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 12వేలు వెంటనే ఇవ్వాలని ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ మోటార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా గౌరవాధ్యక్షులు పగడాల మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ మోటార్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ (ఏఐటియుసి) రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఖమ్మం ఆర్టిఏ కార్యాలయం ఎదుట ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఆర్టిసి తర్వాత లక్షలాది మంది ప్రయాణికులను గమ్య స్థానాలకు చేర్చే అతిపెద్ద రవాణా వ్యవస్థ ఆటో రంగమేనన్నారు. ఉపాధి కోసం ప్రభుత్వంపై ఆధారపడకుండా జీవనోపాధి కోసం అప్పులు చేసి ఆటోలు కొనుగోలు చేసి ప్రతి రోజు మారుమూల గ్రామాల, పట్టణ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పిస్తున్నారని తెలిపారు. అటువంటి ఆటో కార్మికుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గత 30 ఏళ్ల -నుండి ఆటో కార్మికులు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పోరాటం చేస్తున్నారన్నారు. తెలంగాణ వచ్చి పదేళ్లయినా ఆటో కార్మికుల జీవితాల్లో మార్పు రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడంతో ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆటో కార్మికులకు ఏడాదికి రూ. 12వేలు ఇస్తామని హామీ ఇచ్చి దానిని నేటికి నెరవేర్చలేదన్నారు. వెంటనే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడంతో పాటు ఏడాదికి రూ.12వేలు విడుదల చేయాలన్నారు. పట్టణాలు, నగరాల్లో ఆటో స్టాండ్లు ఏర్పాటు చేసి అక్కడ కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల శ్రీనివాసరావు, పేరబోయిన మోహన్రావు, జిల్లా ఉపాధ్యక్షులు టేకుమట్ల శ్రీనివాస్, -సహాయ కార్యదర్శి షేక్ రఫీ, కోశాధికారి ఆరెంపుల సతీష్, జిల్లా సమితి సభ్యులు మీనుగుల నాగేశ్వరరావు, మేళ్లచెరువు -గురవయ్య, రామకృష్ణ, మహేష్, పగడాల మన్మథరావు, మేనయ్య, కొమ్ము రాజు పాల్గొన్నారు.

## వర్షపు నీటి సంరక్షణే లక్ష్యం..జలసిరి - వీబీజీ రాంజీ

### గ్రామసభలు విజయవంతం



**కేశంపేట, జూలై 28, నేటి శుభోదయ :**
కేశంపేట మండల పరిధిలోని కోతపేట, సంగెం, ఆల్వాల, వేములనర్వ, బైర్కాన్‌పల్లి, కొనాయపల్లి, పోల్కొని గుట్ట తండా, పాటిగడ్డ, తూర్పుగడ్డ తండా, సుందరాపూర్ గ్రామపంచాయతీలలో జలసిరి—వీబీజీ రాంజీ పథకాలపై గ్రామసభలు విజయవంతంగా నిర్వహించారు. గౌరవ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశాలకు గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.గ్రామసభలకు ప్రత్యేకాధికారులుగా ఎంపీవో దయానంద్, ఏపీవో అజీజ్, ఏపీఎం కవిత, మండల వ్యవసాయాధికారి రామశివరావు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొని జలసిరి కార్యక్రమం లక్ష్యాలు, వర్షపు నీటి సంరక్షణ ప్రాధాన్యత, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళా సంఘాల సభ్యుల నుంచి పలు అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలు స్వీకరించి, వాటి అమలు విధానాన్ని వివరించారు.కోతపేట గ్రామసభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీఓ జీ. రవిచంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జలసిరి—వీబీజీ రాంజీ పథకాల కింద మండలంలో సుమారు 318 అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. "ఇంటికి ఇంకుడు గుంట – పొలానికి పంటకుంట – ఊరికి ఊటకుంట" అనే నినాదంతో ప్రతి కుటుంబం వర్షపు నీటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాల పెరుగుదలతో వ్యవసాయానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. కార్యక్రమానికి మహిళా సంఘాలు, రైతులు, గ్రామస్థులు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇవ్వగా, ప్రజల భాగస్వామ్యంతో పథకాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు.

# జిల్లాలో ఒక్క ఎకరం కూడ ఖాళీగా ఉంచొద్దు

- పప్పుధాన్యాలు పండించేలా చైతన్యం కల్పించాలి
- ఆజిల్లాలోని ఆదర్శ రైతులు, ఉత్తమ అధికారులకు సన్మానం
- జిల్లా వ్యవసాయ అధికారి దనసరి పుల్లయ్య





**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** జిల్లాలో ఒక్క ఎకరం కూడ ఖాళీగా ఉంచకుండా పప్పు దినుసులు సాగు చేసేలా రైతులలో చైతన్యం కల్పించాలని జిల్లా వ్యవసాయాధికారి దనసరి పుల్లయ్య సూచించారు. స్థానిక రైతు వేదిక లో మంగళవారం నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు నేస్తం వంద ఎపిసోడ్ సందర్భంగా జిల్లా కు చెందిన ఆదర్శ రైతులను, ఉత్తమ వ్యవసాయ విస్తీరణాధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలో –30 శాతం వర్షపాతం నెలకొంద న్నారు. వరి పంటలు వేసి రైతులు నష్టపోవద్దని సూచించారు. బోరు, బావుల పై ఆధారపడి వరి నాట్లు వేస్తున్నారని.. కానీ వాటిలో భూగర్భజలాలు రోజు రోజుకు పడిపోతున్నాయ న్నారు. అంతే కాకుండా విద్యుత్ సౌకర్యం కూడ అంతరాయం ఏర్పడే అవకాశాలు ఉన్నాయన్నారు. దీని వలన రైతులు పెట్టుబడులు పెట్టి నష్టపోవద్దన్నారు. అందుకే రైతులు పప్పు దినుసులు మరియు నీటి తక్కువగా తీసుకునే పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 3.50 లక్షల ఎకరాలకు గాను, ప్రస్తుతం 50 వేల ఎకరాల వరకు వరి సాగు చేశారని అన్నారు. రైతులు ప్రస్తుత పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. జిల్లా సాగు భూమి అంతా సాగులోకి రావాలని..కానీ వరి పంట మాత్రం వేయవద్దని సూచించారు. ఆగస్టులో వర్షాలు వచ్చినప్పటకీ అవి తాగునీరు కు మాత్రమే నని తెలుసుకోవాలని సూచించారు. రైతు నేస్తం 100 ఎపిసోడ్ లో జిల్లా కు చెందిన రైతులు రాష్ట్ర స్థాయిలో అవార్డు లు పొందటం చాలా సంతోషంగా ఉందన్నారు. వ్యవసాయం లో నేలకొండపల్లి మండలం కు చెందిన రైతులు ప్రత్యేక స్థానం పొందుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మా పీడీ, బీ.సరిత, కూసుమంచి ఏడీఏ రాజేష్కుమార్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల వ్యవసాయాధికారి యం.రాధ, "సర్పంచ్ దీరావత్ ఆశోకరాణి, రైతు ప్రతినిధులు మట్టా దుర్గారెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, యలమద్ది లెనిన్, భాస్కర్రావు, వెంకటరెడ్డి, సీత్యానాయక్, ఏఈవో లు దుర్గాభవాని, శిరీష, అవినాష్, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఖమ్మం లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా పర్యటన



**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** జమ్మూ అండ్ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా నేడు ఖమ్మం జిల్లాలో ప ర్యటించ నున్నారు. అందులో భాగంగా ఉదయం 11.30 గంటలకు హైదరాబాద్ నుంచి రోడ్డు మార్గంలో వచ్చి ఖమ్మం కార్పొరేషన్, మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ దగ్గర లో ఎన్ఎస్ పి కాలనీలోని నూతన శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం మధ్యాహ్నం 12.15 గంటలకు వెలుగుమట్లలోని CONROY ఇంటర్నేషనల్ స్కూల్లో జరిగే కార్యక్రమానికి హాజరవుతారు. తర్వాత మధ్యాహ్నం 3.20 గంటలకు ఖమ్మం రూరల్ మండలం, గొల్లగూడెం గ్రామం లోని నామ ముత్తయ్య వరమ్మల స్మృతి వనాన్ని సందర్శించి నివాళులర్పిస్తారు. సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్కు తిరుగు ప్రయాణమవుతారు.

# కెమిస్ట్రీ అతిథి అధ్యాపక ఉద్యోగానికి దరఖాస్తుల ఆహ్వానం



**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** ఖమ్మంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్రం లో అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాల విద్యా కమీషనర్ ఆదేశాల మేరకు 2026–27 విద్యా సంవత్సరానికి ఈ నియామకం జరుగుతుందని తెలిపారు. ఖాళీగా ఉన్న రసాయన శాస్త్రం పోస్ట్ దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పీజీలో ఎస్సి ఎస్టీలకు 50 శాతం మార్కులు, బీసీ జనరల్ అభ్యర్థులకు 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, నెట్, సెట్,పి హెచ్డీ ఉన్న వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. అర్హత ఆసక్తి కలిగిన అభ్యర్థులు అవసరమైన అన్నీ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 30వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు కళాశాలలో సమర్పించాల్సిందిగా కోరారు. ఈ ఉద్యోగానికి ఇంటర్వ్యూ జులై 31 న ఉదయం 11 గంటలకు ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు.

# శ్రీ దిశ హాస్పిటల్స్ లో ఉచిత ఫైబ్రోస్కాన్ విజయవంతం

## -ముఖ్యఅతిథిగా డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం





**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ :** శ్రీ దిశ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఫైబ్రోస్కాన్ ను ఉచితంగా నిర్వహించారు . సుమారుగా 150 మందికి పైగా ఈ ఉచిత ఫైబ్రోస్కాన్ ను వినియోగించుకున్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం పాల్గొన్నారు . ప్రముఖ పల్మనలజిస్ట్ డాక్టర్ క్రాంతిరన్ దేవ్ , ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత కాలుష్య వాతా వరణం , తాగునీరు , తినే ఆహారం ద్వారా జీర్ణ వ్యవస్థ పూర్తిగా స్థబించి పోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయి . మనిషి లివర్ ఏవిధంగా పని చేస్తుంది , ఎంత వరకు పనిచేస్తుందో ఈ ఫైబ్రోస్కాన్ ద్వారా తెలుసుకోవచ్చన్నారు . ముందుగా తెలుసుకుంటే తగిన సలహా సూచనలు జాగ్రత్తలు పాటించడానికి అవకాశం ఉందన్నారు . అందుకే ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించామని పేర్కొన్నారు . ఈ సందర్భంగా మేనేజ్మెంట్ మేకల సుగుణారావు మాట్లాడుతూ శ్రీ దిశ హాస్పిటల్ సామాన్య ప్రజలకు అందుబాటులోకి కార్పొరేట్ వైద్యాన్ని తీసుక రావడమే లక్ష్యంగా పని చేస్తుందని , శ్రీ దిశ హాస్పిటల్స్ నందు అన్ని విభాగాలకు సంబంధించి వైద్యులు అందుబాటులో ఉన్నారని , ప్రతి ఎమర్జెన్సీ కేసు ఇక్కడ చూస్తామని అన్నారు . ఆధునికమైన సౌకర్యాలు అందరికి అందుబాటులో ప్రజా వైద్యాన్ని అందిస్తున్నామనిప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉపయోగించుకోవడానికి ముందుకు రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య , కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మూడుముంతుల గంగరాజు , ప్రముఖ వ్యాపారస్తులు కమతం రామకృష్ణ , సింగాల బిక్షం , మాజీ కార్పొరేటర్ కురాకుల వలరాజు , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర రవి , ప్రముఖ జర్నలిస్ట్ మంద ఉపేందర్ మరియు రమేష్ , అనిల్ , అజయ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు .

# వర్షాభావ పరిస్థితులపై అవగాహన



**ఏన్కూర్, జూలై 28, నేటి శుభోదయ :** ఎల్ ని నో ప్రభావంతో వర్షాభావం తక్కువగా నమోదు అవుతున్న పరిస్థితుల దృష్ట్యా రైతులు వరి, మొక్కజొన్న, మిరప లాంటి పంట వేయకుండా ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి నరసింహారావు కోరారు. ఏన్కూరు మండల పరిధిలోని ఆరికాయలపాడు గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సందర్భంగా ఏవో నరసింహారావు మాట్లాడుతూ.... రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని కందులు, పెసలు, మినుములు, జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, నూనె గింజల పంటలైన వేరుశనగలు వంటి పంటలు వేసుకొని వర్షాభావ పరిస్థితుల నుంచి బయట పడాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అనంతరం ఇరిగేషన్ డి ఈ కిషోర్ మాట్లాడుతూ.... .. పంటలు పండించుకోవడానికి చేప పిల్లల పెంచుకోవడానికి భూగర్భ జలాల్లో వాటర్ స్టోరేజ్ రీఛార్జ్ అవ్వడానికి పంటలకు కుంటలు అనేవి చాలా ముఖ్యమైనదని దీనిని ప్రతి ఒక్క రైతు ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన తెలిపారు. 5 ఎకరాల లో భూమి ఉండి జాబ్ కార్డు ఉన్న ప్రతి రైతు కూడా పంట సంబంధించిన కుంటలు తీసుకోవచ్చని అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ రంజిత్, వర్కింగ్ ఇన్స్పెక్టర్ వీరస్వామి, రైతు లు హనుమంత రెడ్డి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసిన ఎంపీ అర్వింద్ ధర్మపురి

## -నిజామాబాద్ పార్లమెంట్ పరిధి రైల్వే ప్రాజెక్టులపై వినతి



**నిజామాబాద్, జూలై 28, నేటి శుభోదయ :** నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వేలకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులపై సమగ్రంగా చర్చించారు.పెండింగ్లో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు త్వరితగతిన పరిపాలనా,ఆర్థిక అనుమతులు మంజూరు చేయాలని,ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా నవీపేట రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని,అలాగే డిచ్పల్లి రైల్వే క్రాసింగ్ వద్ద రోడ్డు అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కేంద్ర మంత్రిని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.ఈ రెండు ప్రాజెక్టులు పూర్తయితే స్థానిక ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు గణనీయంగా తగ్గడంతో పాటు,రైల్వే క్రాసింగ్ల వద్ద ప్రమాదాలు నివారించబడి ప్రయాణ భద్రత మరింత మెరుగుపడుతుందని ఎంపీ వివరించారు.దీనిపై కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందిస్తూ,ప్రతిపాదనలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశిస్తామని హామీ ఇ చ్చారు. అ దేవిధ ంగా, ఇ టీవ ల ఇందల్వాయి,జానకంపేట వద్ద నూతన రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేసినందుకు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కి ఎంపీ అర్వింద్ ధర్మపురి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో రైల్వే మౌలిక వసతుల అభివృద్ధి,ప్రయాణికుల భద్రత,రవాణా సౌకర్యాల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని ఎంపీ అర్వింద్ ధర్మపురి తెలిపారు.

# స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీడీ ఖాజా ఏకగ్రీవ ఎన్నిక

**వికారాబాద్, జూలై 28, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా పరిగి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పరిగి ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ ఖాజా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా పీడీలు, పీఈటీల సమక్షంలో ఎన్నిక నిర్వహించినట్లు పీఈటీ సంఘం ప్రతినిధి ప్రవీణ్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పీఈటీలు, పీడీల సంఘం సభ్యులు ఖాజాను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఖాజా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం, శిక్షణ అందించేందుకు



కట్టుబడి ఉంటానని పేర్కొన్నారు. జిల్లా క్రీడాభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు సాగుతానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బోరు పైపులను పంచాయతీకి అప్పగించిన వేదాద్రి ఆలయ నిర్వాహకులు

**తలకొండపల్లి, జూలై 28, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలోని అత్యవసర అవసరాల నిమిత్తం గ్రామ పంచాయతీ నుంచి తీసుకున్న బోరు పైపులను వేదాద్రి లక్ష్మీ నృసింహ స్వామి దేవాలయ నిర్వాహకులు మంగళ వారం తిరిగి అప్పగించారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పంచాయతీకి చెందిన బోరు పైపులను, గత ఏడాది ఆలయ అవసరాల కోసం పంచాయతీ కార్యదర్శి అను మతితో నిర్వాహకులు తీసుకున్నారు.వాటి స్థానంలో తాజాగా సరికొత్త పైపులను కొనుగోలు చేసిన ఆలయ కమిటీ ప్రతినిధులు, మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి అధికారికంగా అంద జేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ అయిలు అంజయ్య గౌడ్, మాజీ ఉప సర్పంచులు బోయ నర్సింహ, ఎండి అజీజ్ పాల్గొన్నారు. అలాగే పి. అశోక్ బాబు,



లింగం యాదవ్, మల్లేష్, కల్వకోలు యాదగిరి, తిరుమణి రాఘవేందర్ గౌడ్, తిరుమణి కృష్ణయ్య గౌడ్, వద్దె రాజు, పులి జాల విష్ణు తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు.

# మాదక ద్రవ్యాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

## - మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

**మంథని, జూలై 28, నేటి శుభోదయ :**
దేశంలోకి అక్రమంగా మాదక ద్రవ్యాలను రవాణా చేసి యువతను నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్న ఈ సమయంలో విద్యార్థినీ, విద్యార్థులు మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మంథని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది పిలుపునిచ్చారు.మంగళవారం మండల న్యాయ సేవాధికార కమిటీ ఆధ్వర్యంలో మంథనిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశా లలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటి వల్ల ఆరోగ్యపరమైన, సామాజిక మరియు చట్టప రమైన సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని సూచించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.వి.ఎల్.ఎన్. హరిబాబు, ఉపాధ్యక్షుడు కె. రఘోతం రెడ్డి మాదక



ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, చట్టపరమైన పరిణామా లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎస్. సుమలత, న్యాయవాదులు శశిభూ షణ్ కాచే, సతీష్, సిరివెన్నెలతో పాటు ఉపాధ్యాయులు, విద్యా ర్థినులు పాల్గొన్నారు.

# శంషాబాద్ ప్రధాన రహదారిని బోనాల పండుగకు ముందే రోడ్డు మరమ్మతులు చేపట్టండి : కోలన్ ప్రదీప్ రెడ్డి

**రాజేంద్రనగర్, జూలై 28, నేటి శుభోదయ :**
బోనాల పండుగ సమీపిస్తున్న శంషాబాద్ ప్రధాన రహదారి మరమ్మత్తులు చేయాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావుకు పలుమార్లు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చాలా విడ్డూరంగా ఉందని శంషాబాద్ టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోలన్ ప్రదీప్ రెడ్డి తెలిపారు.మంగళవారం శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళను మర్యాద పూర్వకంగా కలిసి శంషాబాద్ డివిజన్‌లో పోచమ్మ ఆలయా నికి వెళ్లే రహదారి మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారు లను కోరిన పట్టించుకోవడంలేదని ఆమెతో సూచించడం జరి గిందని కొలన్ ప్రదీప్ రెడ్డి,కొన్నమోల శ్రీనివాస్ లు ఇతర నాయకులతో కలిసి ఆమెకు వివరించారు.అంతేకాకుండా శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ తరఫున ఈ నెల 9వ తేదీన జోనల్ కమిషనర్ ను కలిసి బోనాల పండుగను దృష్టిలో ఉంచుకొని పోచమ్మ ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.దీనిపై స్పందించిన జోనల్ కమిషనర్ ఈ పనులను అత్యవసరంగా చేపడతామని హామీ ఇచ్చారు.అయితే బోనాల పండుగకు కేవలం వారం రోజులే మిగిలి ఉన్నప్పటికీ పనులు ప్రారంభం కాకపోవడంతో మళ్లీ సంబంధిత కమిషనర్ సుమన్ రావుకు ఫోన్ ద్వారా సంప్రదించి పనులను వెంటనే ప్రారంభిం చాలని కోరడం జరిగింది.అందుకు ఆయన ఈ అంశం తన పరిధిలో లేదని,సంబంధిత అధికారి కిష్టప్పను కలవాలని



సూచించారు.దీంతో కిష్టప్పను కలిసి రహదారి సమస్యను వివ రించగా,ఒకటి లేదా రెండు రోజుల్లో గ్రావెల్‌తో రహదారిని చదును చేస్తామని తెలిపారు.అయితే గ్రావెల్‌తో తాత్కాలికంగా కాకుండా,ప్రజలకు శాశ్వతంగా ఉపయోగపడే విధంగా వెట్ మిక్స్ ద్వారా రహదారిని లెవెలింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు.దీ నిపై కిష్టప్ప సానుకూలంగా స్పందించి,సంబంధిత అధికారు లకు వెంటనే వెట్ మిక్స్‌తో రహదారి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ ఆలయా నికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికా రులు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని శంషాబాద్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొలన్ ప్రదీప్ రెడ్డి ఇవ్వడం జరిగింది అన్నారు.

# వెల్జాల్ గ్రామసభలో రసాభాస

- తాగునీటి సమస్యపై ప్రశ్నించిన వారిపై దాడికి యత్నించారంటూ ఆరోపణలు
- 9వ వార్డుకు నీటి కనెక్షన్లు కల్పించలేదని సభ్యుల ఆవేదన



**తలకొండపల్లి, జూలై 28, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన జల సిరి గ్రామసభలో తాగునీటి సమస్యపై వాగ్వాదం చోటుచేసుకుంది. 9 వ వార్డులో తాగునీటి కనెక్షన్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వార్డు ప్రజలు ప్రశ్నించగా..గ్రామసభలో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నట్లు స్థానికులు తెలిపారు.నీటి సమస్యపై నిలదీత9వ వార్డులో చాలాకాలంగా తాగునీటి సమస్య ఉందని,కనీసం తాగునీటి కనెక్షన్లు కూడా కల్పించలేదని వార్డు సభ్యులు గ్రామసభ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.సమస్యను పరిష్కరించాలని కోరిన సమయంలో పాలకవర్గానికి చెందిన వ్యక్తులు వ్యంగ్యంగా మాట్లాడటంతో వాగ్వాదం పెరిగిందని గ్రామస్థులు ఆరోపించారు.దాడికి యత్నించారంటూ ఆరోపణ తాగునీటి సమస్యపై ప్రశ్నించిన వారిపై ఉపసర్పంచ్ భర్త భౌతిక దాడికి యత్నించారని కొందరు గ్రామస్థులు ఆరోపించారు.ఈ సందర్భంగా తీవ్ర పదజాలంతో దూషించారని వారు పేర్కొన్నారు. ''ఎక్కడ మినీ వాటర్ ట్యాంక్ ఉంటే అక్కడి నుంచి నీళ్లు తెచ్చుకుని తాగండి'' అంటూ వ్యంగ్యంగా మాట్లాడారని ఆరోపించారు.అధికారుల తీరుపైనా అసంతృప్తిగ్రామసభలో ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే పరిస్థితి లేకపోవడంపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన పాలకవర్గమే ప్రశ్నించిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేయడం సరికాదని పేర్కొన్నారు.అధికారుల జోక్యానికి డిమాండ్వెల్‌జాల్ గ్రామంలో నెలకొన్న పరిస్థితిపై మండల అధికారులు వెంటనే స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు.9వ వార్డుకు తక్షణమే తాగునీటి సౌకర్యం కల్పించాలని,గ్రామసభలో జరిగిన వాగ్వాదం,దాడికి యత్నించారన్న ఆరోపణలపై విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఓటరు నమోదులో అభ్యంతరాలను వెంటనే తెలియజేయాలి : కుల్కచర్ల తహశీల్దార్ పురుషోత్తం



**వికారాబాద్, జూలై 28, నేటి శుభోదయ :**
వికారాబాద్ జిల్లా కుల్కచర్ల: ఓటరు నమోదు ప్రక్రియలో ఏవైనా అభ్యంతరాలు లేదా తప్పులు గుర్తించినట్లయితే వాటిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల నాయకులకు కుల్కచర్ల తహశీల్దార్ పురుషోత్తం సూచించారు. కుల్కచర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలోని లోపాలను గుర్తించి సరిదిద్దడంతో పాటు నిర్ణీత గడువులోగా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్‌ఓలకు ఆదేశించారు. వార్డుల వారీగా సేకరించిన దరఖాస్తు ఫారాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, ఖచ్చితత్వంతో రూపొందేలా అన్ని వర్గాలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

# ఓకే ఇంట్లో రెండుసార్లు ఆగిపోయిన చిన్నారుల నవ్వులు

- స్నేహితురాలి చివరి చూపు కోసం పాఠశాల ఎదుట ఎదురుచూసిన విద్యార్థులు
- 14 ఏళ్ల క్రితం కవల సోదరి, ఇప్పుడు వైదికను కోల్పోయిన తల్లిదండ్రులు





**ఖమ్మం, జూలై 28, నేటి శుభోదయ:** ఒక మరణం కుటుంబాన్నే కాదు. ఓ వీధిని, ఓ పాఠశాలను, ప్రజలను ఓ చిన్ననాటి జ్ఞాపకాలను శోకసంద్రంలో ముంచెత్తుతాయి. అలాంటి విషాదాన్నే మిగిల్చింది ఓ చిన్నారి. 14 ఏళ్ల అప్పుడు ఆ తల్లిదండ్రులు ఏ చిరునవ్వునైతే కోల్పోయారు ఇప్పుడు అదే చిరునవ్వుకు దూరమయ్యారు. ఎదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డుకు చెందిన రంగిశెట్టి ఉదయ్–స్రవంతి దంపతులకు జన్మించిన కవల ఆడపిల్లల్లో ఒకరు పసిప్రాయంలోనే పేగు సంబంధిత సమస్యతో మృతి చెందారు. అదే సమస్యతో బాధపడుతున్న వైదికను తల్లిదండ్రులు ఎన్నో కష్టాలు భరిస్తూ, వైద్య చికిత్సలు అందిస్తూ 14 ఏళ్ల వరకు కాపాడుకున్నారు. కానీ విధి మరోసారి అదే కుటుంబాన్ని పరీక్షించింది. చికిత్స పొందుతూ వైదిక కూడా కన్ను మూసింది. ఒకే సమస్యతో ఇద్దరు కుమార్తెలను కోల్పోయిన ఆ తల్లిదండ్రుల రోదన చూసి పలువురు కంటతడి పెట్టారు.--- చివరి చూపు కోసం ఎదురు చూసిన స్నేహితులుఎదులాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న వైదికకు స్నేహితులు అంటే ఎంతో ఇష్టం. వారితో కలిసి నవ్వుతూ, ఆడుకుంటూ, చదువుకుంటూ గడిపిన రోజులు ఇప్పుడు జ్ఞాపకాలుగా మిగిలిపోయాయి.ఆమె అంతిమయాత్ర పాఠశాల సమీపానికి వస్తోందని తెలిసిన విద్యార్థులు సాయంత్రం వరకు అక్కడే వేచి ఉన్నారు. వాహనం కనిపించగానే పరుగెత్తుకుంటూ వెళ్లి తమ స్నేహితురాలికి చివరిసారి వీడ్కోలు పలికారు. కడసారి ముఖం చూసిన క్షణంలో పలువురు విద్యార్థులు బోరున విలపించారు. అక్కడున్న ఉపాధ్యాయులు, ప్రజలు కూడా ఆ దృశ్యాన్ని చూసి కన్నీళ్లు ఆపుకోలేకపోయారు.

## కూరగాయల అలంకరణ తో మంకాలమ్మకు ప్రత్యేక పూజలు

- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం



**లింగంపల్లి , జూలై 28, నేటి శుభోదయ :** గుట్టల బేగంపేట్ లో ని ప్రసిద్ధ శ్రీ మంకాలమ్మ దేవాలయంలో మంగళవారం ఆషాడ మాస ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ప్రతి మంగళవారం అమ్మవారికి కూరగాయలతో ప్రత్యేక అలంకరణ చేయడం ఇక్కడి ఆనవాయితీ. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా టమాటా, వంకాయ, బీరకాయ, దొండకాయ, బెండకాయ తదితర వివిధ రకాల కూరగాయలతో అమ్మవారి విగ్రహాన్ని అందంగా అలంకరించారు.ఆలయ కమిటీ సభ్యులు ఎం. గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కూరగాయల అలంకరణ చూసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ అందజేశారు .ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆషాడ మాసంలో చేసే ఈ ప్రత్యేక పూజలతో భక్తుల కోరికలు నెరవేరుతాయని, ప్రతి ఏటా ఇదే తరహాలో పూజలు నిర్వహిస్తామని తెలిపారు.

## చిట్యాల గ్రామంలో రూ.15 లక్షల సీసీ రోడ్లు శంకుస్థాపన

### -పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్విని రెడ్డి



**చిట్యాల, జూలై 28, నేటి శుభోదయ :**
పెద్దవంగర మండలం చిట్యాల గ్రామంలో గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి మరో ముందడుగు పడింది. పాలకుర్తి శాసన సభ్యురాలు యశశ్విని రెడ్డి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. రూ.15 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ నిర్వహించారు. గ్రామంలో నాణ్యమైన రహదారుల నిర్మాణం ద్వారా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడంతో పాటు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు కూడా తొలగిపోతాయని ఆమె పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి గ్రామంలో మౌలిక వసతులను అభివృద్ధి చేస్తూ, నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి ఫలాలను ప్రతి ఇంటికీ చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఈదురు బుచ్చమ్మ , మహమ్మద్ రహీం మాజీ ఎంపిటిసి గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లపు కుమార స్వామి వార్డు మెంబర్లు మండల నాయకులు, పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొని అభివృద్ధి పనుల ప్రారంభాన్ని స్వాగతించారు.

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి

### -ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలను కలిసిన టీడబ్ల్యూజేఎఫ్ నేతలు



**న్యూఢిల్లీ, జూలై 28, నేటి శుభోదయ :** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్కలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు పలువురు కేంద్ర మంత్రులను, పార్లమెంటు సభ్యులను కలిసి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలపై సోమవారం జంతర్ మంతర్ లో ధర్నా నిర్వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్ తదితరులు మంగళవారం కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, టీఆర్ ఎస్ పార్టీకి చెందిన వద్దిరాజు రవిచంద్ర తదితరులకు వినతిపత్రాలు అందజేశారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు ఉన్న రైల్వే రాయితీ పాస్ లను గత కోవిడ్ సందర్భంగా రద్దు చేశారని, ఈ సదుపాయాన్ని పునరుద్ధరించాలని వారు కోరారు. దేశవ్యాప్తంగా రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సదుపాయం కల్పిస్తూ జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలని, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయాలని వారు కోరారు. జర్నలిస్టులకు, సొసైటీలకు ప్రభుత్వ స్థలాలు కేటాయించే విషయం పై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునః సమీక్షించి జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఆయా సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కుంచం శ్రీనివాస్, పర్కాల సమ్మయ్య గౌడ్, కె.రమాదేవి,పద్మనాభరావు,నాయకులు గోపాల్, మోయిజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ బద్ధమైన ప్రాథమిక ఓటు హక్కును సద్వినియోగ పరుచు కోవాలంటే డిజిటలైజేషన్ ప్రక్రియకు తోడ్పడాలీ : అందే లక్ష్మణరావు



**రాజేంద్రనగర్, జూలై 28, నేటి శుభోదయ :**
తరాజ్యాంగ బద్ధమైన ప్రాథమిక ఓటు హక్కును సద్వినియోగ పరుచు కోవాలంటే డిజిటలైజేషన్ ప్రక్రియకు తోడ్పడాలీ,అందుకు గాను మేము తలపెట్టిన ఓటర్ జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సహాయ శిబిరం మంగళవారం పుప్పాలగుడ దుర్గా నగర్ లో తలపెట్టగా,విచ్చేసిన మణికొండ,నెక్నంపుర్ డివిజన్ పురజనులకు వారి ఓటు వివరాలు కలిగిన బూతులెవల్ అధికారి సమాచారం,ఎన్యూమరెశన్ ధరకాస్తూ ఫారం పూరించడం,2002 లో వారి యొక్క లేదా వారి పరివారం సభ్యుల ఓటు వివరాలను తెలిపి మ్యాపింగ్ చేయడంలో సంపూర్ణ సహకారన్ని అందించడ మైనదని బి ఆర్ ఎస్ పార్టీ స్థానిక నాయకులు గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,సుమ నలిని,సుమన్,దేవిప్రియ,షేక్ ఆరీఫ్ తదితరులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల పరిశీలన

- షాద్‌నగర్ డివిజన్‌లో ప్రమాదాల నివారణ చర్యలపై పోలీసుల దృష్టి



**షాద్నగర్ , జూలై 28, నేటి శుభోదయ :** షాద్‌నగర్: రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యల్లో భాగంగా షాద్‌నగర్ డివిజన్ పరిధిలోని ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి దానికి ముఖ్య కారణం రోడ్డు నియమాలు సరిగ్గా పాటించకపోవడమే ఓవర్ స్పీడ్ మైనర్ల డ్రైవింగ్ చేయడం తాగి వాహనాలు నడుపుతుండటంతో చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారని పలు బ్లాక్ స్పాట్లను పోలీసు అధికారులు, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు, కాంట్రాక్టర్ కలిసి పరిశీలించారు. చేవెళ్ల జోన్ డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ ఆధ్వర్యంలో, షాద్‌నగర్ ఏసీపీ ఎస్. లక్ష్మీనారాయణతో పాటు సంబంధిత పోలీసు అధికారులు, షాద్‌నగర్, నందిగామ, శంషాబాద్ పోలీస్ స్టేషన్ల ఎస్‌ఐలు, ఎన్‌హెచ్‌ఏఐ ఇంజనీర్ భాను ప్రతాప్ శర్మ, కాంట్రాక్టర్ కలిసి శంషాబాద్, కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను సందర్శించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లను గుర్తించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు చేపట్టడం, రహదారి భద్రతను మెరుగుపరచడం వంటి అంశాలపై అధికారులు పరిశీలన నిర్వహించారు. రహదారి భద్రతకు సంబంధించి అవసరమైన చర్యలను త్వరితగతిన చేపట్టేందుకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటామని కొత్తూరు సిఐ నర్సయ్య మీడియాకు తెలిపారు.

## బైక్ అదుపుతప్పి వ్యక్తికి తీవ్ర గాయాలు



**చిన్నంబావి, జూలై 28, నేటి శుభోదయ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి మియాపూర్ గ్రామానికి చెందిన మల్లేష్(33) తీవ్రంగా గాయపడ్డాడు. బైక్‌పై చిన్నంబావికి వస్తుండగా స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో వాహనం అదుపుతప్పడంతో రోడ్డుపై పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వీపనగండ్ల అంబులెన్స్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం, మెరుగైన వైద్యం కోసం కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఈఎంటీ రాము, పైలట్ వేణు తెలిపారు.

## గంజాయి దొరకక టాబ్లెట్లతో మత్తు.. ముగ్గురు యువకులపై కేసు



**మంథని, జూలై 28, నేటి శుభోదయ :** గంజాయి లభించకపోవడంతో టాబ్లెట్లను నీటిలో కలిపి ఇంజక్షన్ ద్వారా మత్తు పొందుతున్న ముగ్గురు యువకులను మంథని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద టాబ్లెట్లు, సిరంజీలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తెలిపారు.మంథని పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన అవగాహన సమావేశంలో ఏసీపీ మాట్లాడుతూ, మత్తు పదార్థాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు పిల్లలపై నిఘా ఉంచాలని, మెడికల్ షాపుల నిర్వాహకులు వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మైనర్లకు లేదా అనుమానితులకు టాబ్లెట్లు విక్రయించవద్దని సూచించారు. ఈ సమావేశంలో సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ సందీప్ కుమార్, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి శుభోదయ
బుధవారం | హైదరాబాద్
29 - 07 - 2026
www.netisubhodaya.com



# TWJF రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన మద్ద అనిల్ కిషోర్

**కూకట్పల్లి, జూలై 28, నేటి శుభోదయ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ను కూకట్‌పల్లి వార్తా ప్రతినిధి, తెలుగు జనశక్తి ప్రతినిధి మద్ద అనిల్ కిషోర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ, పాత్రికేయుల సంక్షేమమే సమాఖ్య ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వృత్తి గౌరవాన్ని కాపాడుతూ ప్రతి పాత్రికేయుడి హక్కుల సాధన కోసం సమాఖ్య నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని, పాత్రికేయులందరూ ఐకమత్యంతో ముందుకు సాగితేనే తమ హక్కులను సులభంగా సాధించుకోగలరని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ సమక్షంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎర్ర యాకన్న, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, లక్ష్మణ్ గౌడ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జాతీయ మండలి సభ్యులు జగదీష్ గుప్తా, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు రవికుమార్, తెలంగాణ ఉద్యమకారులు & సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, రాష్ట్ర మండలి సభ్యులు చైతన్య రెడ్డి, నాగరాజు గౌడ్, మహేందర్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డితో పాటు పలువురు పాత్రికేయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మద్ద అనిల్ కిషోర్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పాత్రికేయుల సంక్షేమం కోసం సమాఖ్య చేపట్టే కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.




# ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమంలో శీలం తిరుపతి రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 28, నేటి శుభోదయ :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్–సార్)లో భాగంగా,51–రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తాసిల్దార్ బి రాములు తెలిపారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి,నవీన్ హాజర్రై,ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమానికి సంబంధించిన అంశాలపై అధికారులతో చర్చించారు.

# రేపు మండల స్థాయి సమీక్ష సమావేశం

**కేశంపేట, జూలై 28, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా ముఖ్య కార్య నిర్వహణాధికారి (సీఈఓ), జిల్లా ప్రజా పరిషత్ ఆదేశాల మేరకు రేపు ఉదయం 10:30 గంటలకు కేశంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ తెలిపారు. ఈ సమావేశంలో మండలంలోని గ్రామ సర్పంచులు, వివిధ ప్రభుత్వ శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొని గ్రామ పంచాయతీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు ఇతర శాఖల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ సర్పంచుల విధులు, బాధ్యతలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన, శాఖల మధ్య సమన్వయం ద్వారా ప్రభుత్వ పథకాల సమర్థవంతమైన అమలు, జీ.పీ.డి.పీ. (గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక)తో పాటు ఇతర ముఖ్యమైన ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ సమావేశాన్ని ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు కవర్ చేసి ప్రజలకు సమగ్ర సమాచారం అందించాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కోరారు.

# స్వచ్ఛమైన ఓట్ల జాబితా బలమైన ప్రజాస్వామ్యం

- ఎస్ఐఆర్ ప్రక్రియలో అందరి సహకారం అవసరం
- ఆగస్టు 3లోగా పెండింగ్ ఓటర్ల మ్యాపింగ్ పూర్తి చేయాలి
- కొత్తూర్ తహసిల్దార్ ముంతాజ్ బేగం

**షాద్నగర్ , జూలై 28, నేటి శుభోదయ :** ప్రజాస్వామ్యానికి పునాది అయినా ఓటరు జాబితాను మరింత స్వచ్ఛంగా కచ్చితంగా రూపొందించడానికి తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ ఎస్ ఐ ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియలో భాగంగా పెండింగ్‌లో ఉన్న ఓటర్ల మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియ వల్ల జరిగే మేలు అక్రమ డూప్లికేట్ ఓట్లు తొలగింపు అర్హులైన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించడం పారదర్శక విధానంలో ఓటరు జాబితా పక్షాళన ఇంటింటికి వెళ్లి వివరాలు సేకరించి పూర్తి చేసేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కొత్తూర్ తహసిల్దార్ ముంతాజ్ బేగం కోరారు.కొత్తూర్ లో నిర్వహించిన రాజకీయ పార్టీల సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఆమె వెల్లడించారు.కొత్తూర్ పరిధిలో ఓటర్లకు సంబంధించిన ప్రక్రియ ప్రస్తుతం పెండింగ్‌లో ఉందని, ఆయా ఓటర్ల మ్యాపింగ్ పూర్తయ్యేలా రాజకీయ పార్టీల నాయకులు, బూత్ స్థాయి ప్రతినిధులు సహకరించాలని తహసీల్దార్ సూచించారు. ఈ ప్రక్రియను ఆగస్టు 3వ తేదీలోగా పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాజకీయ పార్టీల నుంచి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్,వీరమోని దేవేందర్ ముదిరాజ్,కర్రోల్ల సురేందర్, చిల్కామారి నరసింహ,శివ చారి, తీగపూర్ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు



# ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో 83.46 శాతం ఓటర్ల డిజిటలైజేషన్ పూర్తి

- షాద్‌నగర్ నియోజకవర్గంలో 2,44,426 మంది ఓటర్లు..
- 18,364 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పెండింగ్

**షాద్నగర్ , జూలై 28, నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా షాద్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ కొనసాగుతోంది. జూలై 28వ తేదీ మధ్యాహ్నం 2 గంటల వరకు అందిన ఏఈఆర్ఓల వారీ నివేదిక ప్రకారం నియోజకవర్గంలో మొత్తం 2,44,426 మంది ఓటర్లు ఉండగా, ఇప్పటి వరకు 2,03,992 మంది ఓటర్ల వివరాలు డిజిటలైజ్ అయ్యాయి. దీంతో మొత్తం 83.46 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది.నివేదిక ప్రకారం కొత్తూరు మండలంలో 88.03 శాతం, నందిగామలో 86.45 శాతం, కొందుర్గ్‌లో 91.13 శాతం, జిల్లేడ్–చౌదరిగూడలో 89.67 శాతం, కేశంపేటలో 90.04 శాతం, ఫరూక్‌నగర్ రూరల్‌లో 88.11 శాతం డిజిటలైజేషన్ పూర్తయింది. షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో మాత్రం 64.39 శాతం డిజిటలైజేషన్ పూర్తయినట్లు నివేదికలో వెల్లడైంది. నియోజకవర్గ వ్యాప్తంగా 2,26,062 మంది ఓటర్లకు సంబంధించిన ప్రక్రియ పూర్తికాగా, మొత్తం 92.49 శాతం ప్రక్రియ పూర్తయింది. ఇంకా 18,364 మంది ఓటర్లకు సంబంధించిన డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉన్నట్లు నివేదిక స్పష్టం చేస్తోంది. అత్యధికంగా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 11,881 మంది, ఫరూక్‌నగర్ రూరల్‌లో 2,294 మంది, నందిగామలో 1,802 మంది, కొత్తూరులో 1,146 మంది ఓటర్ల డిజిటలైజేషన్ పెండింగ్‌లో ఉన్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్, డిజిటలైజేషన్ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, బీఎల్ఏలు సహకరించాలని అధికారులు కోరుతున్నారు..



# టౌన్ 3 పోలీస్ స్టేషన్ ను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య




**నిజామాబాద్ , జూలై 28, నేటి శుభోదయ:** నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టౌన్ 3 పోలీస్ స్టేషన్‌ను పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య మంగళవారం పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వివిధ రకాల ఫైల్స్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేసి,పోలీస్ విభాగం నిర్వహిస్తున్న పనితీరును పరిశీలించారు.అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న కేసుల వివరాలు అడిగి తెలుసుకుని,ప్రతి కేసుకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్‌తో నాణ్యమైన దర్యాప్తు చేయాలని ఆదేశించారు.సైబర్ నేరాలపై పాఠశాలలు,కళాశాలలు,సోషల్ మీడియా ద్వారా అవగాహన కల్పించాలని,ఆన్‌లైన్ బెట్టింగ్,గేమింగ్ యాప్‌ల పట్ల యువతను జాగ్రత్త చేయాలని సూచించారు.డ్రగ్స్ నిషేధంపై అవగాహన కార్యక్రమాలు,ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్,నిఘా వ్యవస్థ బలోపేతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.సిబ్బంది 24X7 హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో ఉండాలని,ఆరు నెలలకోసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని,హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్,టౌన్ సీఐ శ్రీనివాస్ రాజ్,ఎస్ఐలు ఎ.హరిబాబు,నారాయణ సిబ్బంది పాల్గొన్నారు.

# డిఎంహెచ్ఓ నువెంటనే బదిలీ చేయండి

**-వైద్య ఆరోగ్య శాఖ మంత్రినీ కలసిన టీఎన్జీవో నేతలు**

**ఇబ్రహీంపట్నం , జూలై 28, నేటి శుభోదయ :** ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలోని వైద్య ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్నటువంటి క్రింది స్థాయి ఉద్యోగులను వేధింపులకు గురిచేస్తున్న రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓపై చర్యలు తీసుకోవాలని గతంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విన్నవించిన టీఎన్జీవో నేతలు.స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ డి ఎం హెచ్ వో పై ఎంక్వయిరీ చెయ్యమని అధికారులను ఆదేశించారు. దీంతో రంగారెడ్డి డిఎంహెచ్ఓపై ఎంక్వయిరీ రిపోర్టును ప్రభుత్వానికి చేరడంతో తక్షణమే బదిలీ చేయాలని మంత్రి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఊటు యశ్వంత్, కార్యదర్శి శ్రీనివాసరావు.



# బంధువుల ఇంటికి వచ్చి తప్పిపోయిన వ్యక్తి

**తలకొండపల్లి , జూలై 28, నేటి శుభోదయ :** తలకొండపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో బంధువుల ఇంటికొచ్చి తప్పిపోయిన వ్యక్తి తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి. జానకి రామ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మండలం, ప్రశాంతి నగర్ కు చెందిన మల్లె కేడి సతీష్ (36) కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం గట్టు ఇప్పలపల్లి గ్రామానికి బంధువుల ఇంటికి వచ్చారు.రాత్రి అందరూ అక్కడే బస చేయగా,మరుసటి రోజు ఉదయం లేచి చూసేసరికి సతీష్ కనిపించలేదు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యం బాగోలేక మతిస్థిమితం సరిగా లేదని కుటుంబ సభ్యులు తెలిపారు.కుటుంబ సభ్యులు చుట్టుపక్కల మొత్తం వెతికినా ఆచూకీ లభించలేదు.దీంతో తప్పిపోయిన నితీష్ యొక్క అన్న సాయి కిరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసును ఎస్సె కె. శేఖర్ కు అప్పగించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు.నితీష్ ఎక్కడైనా కనిపిస్తే వెంటనే తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ కి 87126 63341 సమాచారం ఇవ్వాలని కోరారు.



Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620